సూర్య
www.suryaa.com
వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా
గురువారం 10 అక్టోబర్ 2024 : పేజీలు 8

## ఆదినారాయణ రెడ్డిని విమర్శించే నైతిక హక్కు రామసుబ్బారెడ్డికి లేదు : భూపేష్ సుబ్బరామిరెడ్డి




జమ్మలమడుగు రూరల్ మేజర్ న్యూస్ :నియోజవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించే ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డిని విమర్శించే నైతిక హక్కు ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డికి లేదని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి చదిపిరాల భూపేష్ సుబ్బరామిరెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక టిడిపి కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో భూపేష్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి చేసే వ్యక్తిని విమర్శిస్తే కోపం రాదా అని ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి గతంలో మిమ్మల్ని విమర్శించినప్పుడు ఈ విమర్శ అప్పుడు ఎందుకు లేదని ప్రశ్నించారు. జమ్మలమడుగు ఎర్రగుంట్లలో అన్న క్యాంటీన్లో ఏర్పాటు, నియోజక వర్గానికి మొదటి దశలో రూ.16 కోట్లు అభివృద్ధి పనులు తెచ్చినవి కనబడడం లేవా అని ప్రశ్నించారు. జగన్ ఆదేశించారని విమర్శిస్తే ఇలాగే ఉంటుందని తెలిపారు. కార్యకర్తల కోసం, నియోజకవర్గ అభివృద్ధి కోసం దేవగుడి కుటుంబం ఎప్పుడూ ముందుంటుందన్నారు. వైద్యం, విద్య బాగుంటే నియోజవర్గం బాగుంటుందని నమ్మిన ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి అన్నారు. బాధ్యతతో పనిచేసే ఎమ్మెల్యేను మాట్లాడం సరికా దన్నారు. చిన్న వయసులోనే ఎంపీగా పోటీ చేసి ఐదు నియోజక వర్గాల్లో అవినాష్ రెడ్డిని ఓడించిన విషయం మీకు తెలియదా అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి, దేవగుడి యూత్ నాగేశ్వర్ రెడ్డి, గోన పురుషోత్తం రెడ్డి, పోన్న తోట శ్రీను, జయ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# అడవిచెర్ల పల్లి నుండి పాపాగ్నికి నీరు విడుదల

## 15 వేల ఎకరాల ఆయకట్టుకు నీరందిస్తున్నాం : కలెక్టర్ శివ శంకర్ లోతేటి

## చిరకాల వాంఛ నేటికి తీరింది : కమలాపురం ఎమ్మెల్యే పుత్త కృష్ణచైతన్య రెడ్డి



కమలాపురం, మేజర్న్యూస్: జిఎన్ఎస్ఎస్ 36 కీమీ. పాయింట్ అడవిచెర్ల పల్లి నుండి పాపాగ్నికి నీటి విడుదల చేయడం వల్ల 15 వేల ఎకరాల భూమికి నీరందించడం జరుగు తోందని జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి అన్నారు. బుధవారం కమలాపురం నియోజ కవర్గంలోని వీరపునాయునిపల్లి మండలం జి ఎన్ ఎస్ ఎస్ 36 కీమీ. పాయింట్ అడవిచెర్ల పల్లి వద్ద నుండి పాపాగ్నికి నీటి విడుదల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్య రెడ్డి, నాయకులు పుత్తా నరసింహ రెడ్డి హాజరై నీటిని విడుదల చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి మాట్లాడుతూ ఈ రోజు ఎంతో మంచి కార్యక్రమానికి కమలాపురం నియోజకవర్గంలో కమలాపురం శాసన సభ్యులు పుత్తా కృష్ణచైతన్య రెడ్డి శ్రీకారం చుట్టడం జరిగిందని అన్నారు. జి ఎన్ ఎస్ ఎస్ 36 కీమీ. పాయింట్ అడవిచెర్లపల్లి వద్ద నుండి 12 కీమీ. పొడవునా మగిమేరు వంక ద్వారా నీటిని విడుదల చేసి పాపాగ్ని నీటిని పంపి పాపాగ్ని నదిని రిచార్జి చేసి పాపాగ్ని సమీపంలోని పలు ప్రాంతాలకు డైరెక్ట్ గా గానీ, ఇండైరెక్టు గా గాని సుమారు 15 వేల ఎకరాల ఆయకట్టు ఇచ్చే కార్యక్రమాన్ని కమలాపురం శాసనసభ్యులు ప్రణాళిక బద్దంగా రూపకల్పన చేసి ఉన్నారన్నారు. ఈ ప్రాంతం పై పూర్తి అవగాహన కలిగిన వారి తండ్రి గారైనా పుత్తా నరసింహారెడ్డి, 15 వేల ఎకరాలు 4 మండలాలకు సంభందించి సాగునీరు, త్రాగు నీరు అందించడం జరుగుతోందని అన్నారు. ఈ పనిని రూ. 2 కోట్లతో చేయడం జరిగిందన్నారు. కమలాపురం నియోజకవర్గంలో ప్రజలు వ్యవసాయం కోసం ఇబ్బంది పడకూడదన్న ఉద్దేశ్యం తో ఈ విధంగా చేసి పాపాగ్ని ద్వారా రిచార్జి చేస్తూ 15 వేల ఎకరాల ఆయకట్టుకు నీరందించడం జరుగుతోందన్నారు. ఇందుకు కమలాపురం శాసనసభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డికి వారి తండ్రి గారైనా పుత్తా నరసింహారెడ్డి కి, ఇరిగేషన్ అధికారులకు అభినందనలు తెలిపారు. కమలాపురం శాసనసభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి



మాట్లాడుతూ వర్షాలు తక్కువ కురిసిన కారణంగా కమలాపురం నియోజక వర్గంలో గ్రౌండు వాటర్ తగ్గిందని, తాగునీటి కూడా ఇబ్బంది వచ్చే పరిస్థితి సమయంలో తన తండ్రి తనకు ఈ ప్రాంత మంతా అనుభవం కలిగి ఉన్నారని ఇర్రిగేషన్ ఈ విధంగా తీసుకురావాలని చెప్పారన్నారు. అనంతరం డ్యామును సందర్శించారు. కార్యక్రమంలోపులివెందుల ఆర్డీవో భానుశ్రీ, ఇరిగేషన్ ఏస్ఈ మల్లికార్జున రెడ్డి, వెంకట్రామయ్య, తహసీల్దార్ లక్ష్మీ దేవి పాల్గొన్నారు.

## నేరాలకు పాల్పడే దొంగ అరెస్ట్

### రూ.6.5 లక్షల విలువైన బంగారు ఆభరణాల స్వాధీనం



కడప క్రైమ్ మేజర్ న్యూస్: వ్యసనాలకు బానిసై తరచూ నేరాలకు పాల్పడే దొంగను అరెస్టు చేసి అతని వద్ద నుంచి రూ.6.5 లక్షల విలువైన బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ విషయమై కడప నగరంలో బుధవారం మీడియాకు వివరించారు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి. కడప నగరం మోచంపేటకు చెందిన అక్బర్ ఆలీ అనే ఎలక్ట్రీషియన్ డిగ్రీ వరకు చదువుకొని ఎలక్ట్రిషన్ పనులకు వెళ్తూ అందులో వచ్చిన సంపాదన తన చెడు అలవాట్లకు సరిపోక క్రమంగా నేరాలకు పాల్పడుతూ రాత్రిపూట మరియు పగటి పూట ఇళ్లల్లో దొంగతనాలు చేస్తూ అలాగే ఒంటరిగా ఉన్న ఆడవారి మెడలోని బంగారు చైన్లను లాక్కొని వెళ్తూ ఇలా వివిధ రకాల నేరాల్లో పాల్గొన్న ఈ వ్యక్తి పై ఇప్పటికే కడప వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో మూడు కేసులు, కడప టూ టౌన్ పోలీస్ స్టేషన్ నందు మూడు కేసులు, కడప తాలూకా పోలీస్ స్టేషన్ నందు నాలుగు కేసులు, చిన్నచౌకు పోలీస్ స్టేషన్ నందు రెండు కేసులు, చెన్నూరు పోలీస్ స్టేషన్ నందు ఒక కేసు, వల్లూరు 6లో

## గంజాయి వ్యాపారం చేస్తే తాట తీస్తాం

### ఇద్దరు గంజాయి వ్యాపారాలు అరెస్ట్ ...కేజీ గంజాయి స్వాధీనం

### రూరల్ సీఐ బి.వి. రమణ

పుల్లంపేట, మేజర్ న్యూస్ గంజాయి వ్యాపారం చేసే వారి తాట తీస్తామని రూరల్ సీఐ బి.వి రమణ తెలియజేశారు. బుధవారం పుల్లంపేట పోలీస్స్టేషన్ నందు ఇటీవల అదుపులోకి తీసుకున్న గంజాయి వ్యాపారస్తులను మీడియా ముందు హాజరు పరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుల్లంపేట మండలం అప్పయ్య రాజు పేట గ్రామ సమీపంలోని హైవే రోడ్డు పక్కన ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ సమీపంలో గంజాయి విక్రయిస్తున్న షేక్ అఫ్రిది, కడప మాసాపేటలో కాపురం ఉండే పులలక్ష్మీదేవి అనే గంజాయి అమ్మే వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి కిలో గంజాయిని స్వాధీనం చేసుకుందామని, వారిపై కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించామని తెలియజేశారు. గంజాయి అక్రమ రవాణా చేస్తూ యువతను దానికి బానిసను చేస్తూ కొందరు వ్యాపారం చేస్తున్నారని, గంజాయి పై పోలీసులు ఉక్కుపాదం మోపుతారని, ఎంత పెద్ద వారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఆయన హెచ్చరించారు. గంజాయి మత్తులో ఇప్పటికే అనేక మంది యువత అనేక కేసుల్లో ఇరుక్కుంటు న్నారని, తల్లిదండ్రులు కూడా తమ పిల్లల నడవడికపై ఎప్పటికప్పుడు నిఘా



ఉంచి సరైన దారిలో వెళ్లేలా చర్యలు తీసుకోవాలని, గంజాయికి బానిసైతే బయటపడడం అంత సులభం కాదని, యువత చెడు అలవాట్లకు లోనై జీవితం నాశనం చేసుకోవద్దని ఆయన హితవు పలికారు. ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలపై, గంజాయి విక్రయాలు, రవాణా పై సమాచారం అందిస్తే వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని, సమాజ శ్రేయస్సు కోసం ప్రతి ఒక్కరూ అసాంఘిక కార్యక్రమాలపై పోలీసులతో కలిసి పని చేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో పుల్లంపేట ఎస్సై మోహన్కుమార్గౌడ్, పోలీస్సిబ్బంది పాల్గొన్నారు.

## వివేకనంద సేవా శ్రమం ఆధ్వర్యంలో అనాథ యువకుడికి అంత్యక్రియలు



కలసపాడు, మేజర్ న్యూస్ : మండలంలోని కరణం వారి పల్లె గ్రామా నికి చెందిన ఈశ్వరయ్య (26)కు అమ్మ నాన్న చనిపోయారు. గుండె జబ్బుతో, మానసిక అనారోగ్యంతో బాధపడుతున్న ఈశ్వరయ్య గత సంవత్సరం వివేకానంద సేవాశ్రమం వ్యవస్థాపకులు రామ కృష్ణా రెడ్డి ఆదరించి ఆశ్రయం కల్పించాడు. ఇంతకాలం ఈశ్వరయ్యకు సేవలు అందించినప్పటికి బుధవారం అనారోగ్యంతో మరణించాడు. అయినవారు ఎవరూ లేకపోవడంతో ఆశ్రమం వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి, తన మిత్రుడు వెంకటేష్‌తో కలిసి సంప్రదాయ బద్ధంగా అంత్యక్రియలు నిర్వహించారు.

## ఘనంగా వెంకన్న ఆలయంలో శరన్నవరాత్రులు వేడుకలు



సింహాద్రిపురం, మేజర్‌న్యూస్ : సింహాద్రిపురంలోని శ్రీ వెంకటేశ్వర ఆలయంలో శరన్నవ రాత్రులు ఏడో రోజు బుధవారం అర్చకులు డి.హరిప్రసాద్ శర్మ, పి. హరిప్రసాదశర్మ అద్వర్యలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఉదయాస్తమాన ఉభయ దారులు వెన్నపూస లక్ష్మీరెడ్డి, లక్ష్మి నరసమ్మ, మహేశ్వర రెడ్డి, శీరీష దంపతులు, ద్వారకనాధరెడ్డి, నాగేశ్వరమ్మ, శంకర్ రెడ్డి, రమాదేవి, నాగేంద్ర రెడ్డి, శివలీల దంపతులను పూర్ణ కుంభంతో అర్చకులు స్వాగతం పలికారు. పూజల్లో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.సాయంత్రం ఆలయంలో కుంకుమార్చన పూజలు నిర్వహించనున్నారు. మూల నక్షత్రము సందర్భంగా సాయంత్రం పల్లకిలో సింహాద్రిపురం వీదుల్లో భక్తులకు శ్రీరామ అవతారంలో దర్శనం ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు

సీఐ ఏ.సురేష్ రెడ్డి




వేంపల్లె మేజర్ న్యూస్: పాపాగ్నినది నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని వేంపల్లె సీఐ ఏ.సురేష్ రెడ్డి హెచ్చరించారు. బుధవారం తన సిబ్బందితో కలిసి అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వారి పై సిఐ దాడులు చేశారు. దీంతో రెండు ట్రాక్టర్లు, ఒక లారీని సీజ్ చేసి స్టేషన్ కు తరలించారు. అనంతరం కేసు నమోదు చేశారు. సిఐ మాట్లాడుతూ ఏవరైనా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని తెలిపారు.

## స్కూల్ గేమ్స్‌లో సత్తా చాటిన పోరుమామిళ్ల క్రీడాకారులు



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : ఈ నెల తిరుపతిలో 6 వ తేదీ నుండి 8వ తేదీ వరకు జరిగిన శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ నందు జరిగిన స్కూల్ గేమ్స్ రాష్ట్రస్థాయి టైక్వాండో పోటీలలో పోరుమామిళ్ల విద్యార్థులు పాల్గొని నాలుగు పతకాలు సాధించారని మాస్టర్ నాయబ్ రసూల్ తెలిపారు. అండర్ 17 విభాగంలో అబూబకర్ రజక పతకం, సాజిద్ కాంస్య పతకం,అమర్నాథ్ కాంస్య పతకం,చరణ్ బంగారు పతకాలు సాధించారని మాస్టర్ తెలిపారు. బంగారు పతకం సాధించిన చరణ్ మధ్యప్రదేశ్ లో జరుగు జాతీయ స్థాయి తైక్వాండో పోటీలలో పాల్గొనుటకు అర్హత సాధించినట్లు మాస్టర్ నాయబ్ రసూల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కోచ్‌లు సుభాష్,ఉస్మాన్ పాల్గొన్నారు.

## పల్లె పండుగ పై హర్షం వ్యక్తం



కడప ఏడురోడ్లు, మేజర్‌న్యూస్: సమగ్ర గ్రామీణా భివృద్దే లక్ష్యంగా ఈనెల 14 నుండి ప్రారంభించే పల్లె పండుగ వారోత్సవాల్లో 4,500 కోట్లతో 30 వేల అభి వృద్ధి పనులకు భూమి పూజ చేయునున్నట్లు ఉప ముఖ్యమంత్రి,రాష్ట్ర పంచాయ తీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ వెల్లడించడం పట్ల జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నేత డా. దాసరి రవిశంకర్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు రాష్ట్రవ్యా ప్తంగా పల్లె పండుగ వారోత్సవాల నిర్వహణపై కలెక్టర్లు, ఇతర జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పవన్ కళ్యాణ్ ఆదేశాలు జారీ చేశారన్నారు 4500 కోట్ల పనులకు గ్రామ సభల్లో పంచాయతీలు, తీర్మానాలు చేశాయి. ఆమోదించిన పనులు వారోత్సవాల్లో ప్రారంభించాలి. ఈ చేపట్టిన పనులు సంక్రాంతిలోగా పూర్తి చేసి మళ్లీ సంబరాలు చేసుకోవాలని పవన్ కళ్యాణ్ సూచించారని తెలిపారు.

## సాంప్రదాయ బద్ధంగా దుర్గా హెూమం



పులివెందుల మేజర్‌న్యూస్: పులివెందుల గ్రామ దేవత శ్రీ అంకాలమ్మ తల్లి దేవస్థానంలో దసరా ఉత్సవాలలో భాగంగా బుధవారం ఉదయం శ్రీ అంకాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు అలంకారాలు చేశారు. అనంతరం శ్రీ దుర్గా హెూమాన్ని నిర్వహించారు. బ్రహ్మశ్రీ కాశీభట్ల గోపీనాథ్ శర్మ పర్యవేక్షణలో వేద విద్యా ప్రవీణ సతీష్ శ్రీకాంత్ శాస్త్రి ఇలా ఆధ్వర్యంలో ఈ హెూమాలను నిర్వహించారు. బ్రహ్మశ్రీ స్థానికమ్ అర్చకం వరదాచార్యులు నేతృత్వంలో అమ్మవారికి అలంకరీకరణ చేశారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు. సాయంత్రం అమ్మవారు శ్రీ సరస్వతి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు ఈ కార్యక్రమాలలో పెద్ద ఎత్తున ప్రజలు భక్తులు పాల్గొన్నారు. అమ్మవారి ఉత్సవాల సందర్భంగా బండి మల్లారెడ్డి ప్రసాదాన్ని భక్తులకు అందజేశారు.ఈ కార్యక్రమాలలో ఆలయ చైర్మన్ తిరుమల శెట్టి వెంకట నాగేంద్ర ప్రసాద్, ఆలయ ఈవో వెంకటరమణ ఆలయ ప్రధాన అర్చకులు రోళ్ళ సురేష్ బాబు, చంద్రశేఖర్స్వామి, బొట్టు బాలుడు, బలిజ సంఘం మాజీ అధ్యక్షులు శ్రీపతి బాలుడు, మాజీ అధ్యక్షులు యార్వ వెంకటసుబ్బయ్య, కదిరి గంగాధర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు చిన్నకోట్ల రాజా బోలికొండ వరలక్ష్మి, కత్తి సుశీలమ్మ, చింతకుంట అంజలి, దిండుకోరి నాగభూషణం , కాకి రాముడు, షేక్ మున్న, ఆర్టీసీ రాయుడు, ఆలయ కార్యవర్గ సిబ్బంది పాల్గొన్నారు.

## చంద్రబాబు ఇచ్చిన హామీలు అమలు చేయాలి



కడప ఎర్రముక్కపల్లె,మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల ప్రచారంలో వాలంటీర్లకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాలంటీర్స్ అసోసియేషన్ వైఎస్సార్ కడప జిల్లా ఇన్చార్జి సయ్యద్ ఇస్సాక్ అహ్మద్ కోరారు బుధవారం స్థానిక వైఎస్సార్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తమ నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు వాలంటీర్ వ్యవస్థను తీసుకు రావడంతో తమ లాంటి పేదలకు ఎంతో మందికి ఉద్యోగాలు వచ్చాయని దాని ద్వారా తాము కుటుంబ జీవనం సాగించే వారమని చెప్పారు గత నాలుగు నెలలుగా జీతాలు రాక పోవడంతో తాము ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తంచేశారు తాము ప్రజలకు ఎంతో సేవ చేశామని చెప్పారు అయితే చంద్రబాబు మీ ఉద్యోగాలు ఉంటాయని జీతం రూ 10 వేలు పెంచి మీ సేవలు వినియోగించు కుంటామని హామీ ఇచ్చారని చెప్పారు ఇంతవరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని వాపోయా రు.తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు.ఇటీవల విజయవాడ వరద బాధితులకు కూడా సేవ చేశామని చెప్పారు ప్రస్తుత టిడిపి ప్రభుత్వం గ్రామ వార్డు వాలంటీర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు తమకు న్యాయం చేసి ఆదుకో వాలని కోరారు ఈ సమావేశంలో వాలంటీర్లు బాల గంగయ్య, రాము, సుబ్బారెడ్డి, సుధీర్, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 10 తపాలా శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక ఆధార్ సేవలు

జమ్మలమడుగు రూరల్, మేజర్‌న్యూస్: ప్రొద్దుటూరు డివిజన్ తపాల శాఖ సూపరింటెండెంట్ జి కిరణ్ అక్టోబర్ 10న జాతీయ తపాలా వారోత్సవాల్లో భాగంగా ప్రొద్దుటూరు తపాలా శాఖ ఆధ్వర్యంలో ఆధార్ సర్వీసుల ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేయబడిందని పత్రికాముకంగా తెలియజేశారు. కార్యక్రమంలో భాగంగా అక్టోబర్ 10న ప్రొద్దుటూరు ప్రధాన తపాలా కార్యాలయం, పులివెందుల ప్రధాన తపాల కార్యాలయం, హౌ మస్ పేట తపాలా కార్యాలయం, మైదుకూరు తపాలా కార్యాలయంలో ఆధార్ సేవలు అందించబడతాయని తెలియజేశారు. ఆధార్ సేవలు వినియోగించుకునేవారు గురువారం పత్రికా ప్రకటనలో తెలియజేసిన తపాలా శాఖ శాఖ కార్యాలయంలో సంప్రదించాలని తెలియజేశారు.

## గ్రామ దేవతకు దసరా ఉత్సవాలు



రాజుపాళెం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన రాజుపాళెంలోని కొత్తకొట్టాలలో వెలసి ఉన్న గ్రామ దేవత అంకాలమ్మకు శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. బుధవారం అమ్మవారు శ్రీ సరస్వతి దేవి అలంకారంలో దర్శనమిచ్చారు. గత ఏడాది లాగానే దసరా ఉత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి అలాగే వెంగళాయపల్లె గ్రామ ప్రజలు మడువంక వద్ద ఉన్న శివాలయంలో పార్వతి దేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుపుతున్నారు. పుణ్యక్షేత్రమైనవెల్లాలలోని భీమలింగేశ్వర స్వామి ఆలయంలో కొలువై ఉన్న పార్వతి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు

# ప్రత్యర్థి వేధింపుల నుండి కాపాడండి

**- మా భూమి మాకు వర్తించేలా చూడండి**

**- సబ్ కలెక్టర్, జిల్లా ఎస్పీలకు బాధితుల ఫిర్యాదు**



మదనపల్లె మేజర్ న్యూస్: ప్రత్యర్థి వేధింపుల నుండి కాపాడాలని మా భూమి మాకు వర్తించేలా చూడాలని మదనపల్లి సబ్ కలెక్టర్, అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడుకు మదనపల్లి మండలం,వేంపల్లి పంచాయతీ, బండకాడపల్లికి చెందిన సి.అమరనారాయణ, సి.శ్రీనివాసులు వారి కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ మా పల్లెకే చెందిన నిశాంత్ చంద్రశేఖర్ అనే వ్యక్తులు అతని అనుచరులు గత ఐదు సంవత్సరాలుగా ఇంటి స్థలం విషయమై అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు.ఇదిలా ఉండగా మా మన భూమిలో ఉన్న భూమిపై పెత్తనం చెలాయిస్తూ మాపైనే అక్రమంగా ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇదే విషయమై పలుమార్లు పెద్దమనుషులు పంచాయతీ చేసిన,అధికారుల దృష్టికి తీసుకెళ్లిన మాకు ఎక్కడ న్యాయం జరగ లేదని విలపించారు. ఈ విషయంలో తమ కుటుంబ సభ్యులు తీవ్ర మనో వేదనకు గురయ్యారని తెలిపారు. దీంతో చేసేది లేక బుధవారం సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకునేందుకు సిద్ధపడగా, జిల్లా ఎస్పీ మదనపల్లి రావడంతో ఆయనకు తమ గోడును విన్నవించు కున్నామన్నారు. దీనిపై ఎస్పీ స్పందించి, పోలీసు అధికారులను పంపించి సర్వే చేయించి మీకు తగిన న్యాయం చేస్తామని ఆమె ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పటికైనా తమ ఆవేదనను పోలీసు ఉన్నతాధికారులు గ్రహించి మమ్మల్ని ఇబ్బందులకు గురి చేస్తున్న వ్యక్తిని, అతని అనుచరులపై కఠినచర్యలు తీసుకోవాలని వేడుకుంటున్నామన్నారు.

# గ్రామపంచాయతీ అభివృద్ధికి కృషి

**పంచాయతీ సెక్రెటరీ రాజేష్**



సిద్ధవటం మేజర్ న్యూస్ సిద్ధవటం మండలం పెద్దపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శిగా రాజేష్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. కొండాపురం మండలం, ఓబన్నపేట గ్రామపంచాయతీ నుండి సిద్ధవటం మండలం పెద్దపల్లి గ్రామ పంచాయతీ సెక్రటరీగా రాజేష్ బుధవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ చిన్నక్క ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తానని డ్రైనేజీ పారిశుధ్యం పై ప్రజలకు ఎలాంటి సమస్య లేకుండా పరిష్కా రం చేస్తానని ఆయన అన్నారు ప్లాస్టిక్ వంటి పదార్థాలు డ్రైనేజీ లో వేయకుండా గ్రీన్ అంబాసిడర్ వాహనంలో ప్రతి ఒక్కరూ వేయాలని భాకరా పేట బస్టాండ్ కూడలిలో ఉన్న చిరు దుకాణ వ్యాపారస్తులు దుకాణాల వద్ద అపరిశుభ్రత లేకుండా చూడాలని మురికి నీరు రోడ్లపైకి ఎవరు వేయకూడదని దానివల్ల గ్రామాల్లో ప్రజలకు ఆటంకంగా ఉంటుందని రాత్రివేళల్లో గ్రామ పంచాయతీలో విద్యుత్ దీపాలు సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకుని వస్తే గ్రామ సర్పంచ్ అధ్యక్షతన సమస్య పరిష్కారం చేస్తా అని ఆయన అన్నారు.

# వీఆర్వో భౌతిక కాయానికి నివాళు లర్పించిన మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి



చిన్నమండెం మేజర్ న్యూస్. చిన్నమండెం మండలం వండాడి గ్రామం హరిజనవాడకు చెందిన వీఆర్వో శివయ్య బౌతిక కాయానికి టిడిపి యువనాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి చిన్నమండెం మండలం వండాడి గ్రామం హరిజనవాడకు చెందిన వీఆర్వో శివయ్య బౌతిక కాయానికి టిడిపి యువనాయకులు డాక్టర్ మండి పల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డిి నివాళులు అర్పించారు. వెంకట రామిరెడ్డి మాజీ సర్పంచ్ రమేష్ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే ఆదేశాలను అధికారులు తప్పక అమలు పరచాలి

**- టిడిపి కార్యకర్తలతో శాసనసభ్యులు మమేకం కావాలి**

**- టిడిపి పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ వెల్లడి**



మదనపల్లె టౌన్, మేజర్ న్యూస్ : ఎమ్మెల్యే ఆదేశాలను నియోజక వర్గంలో అధికారులు పాటించి తీరాల్సిందేనని టిడిపి పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ వెల్లడించారు.బుధవారం నిమ్మనపల్లి సర్కిల్ నందు తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ టిడిపి కార్య కర్తలు ఏవైనా అవసరాల కోసం అధికారులను సంప్రదిస్తే పనులు జరగడం లేదని, దీంతో ఎమ్మెల్యే సిఫారసు చేయవలసి వస్తోందన్నారు. కావున అనుకూ లమైన అధికారులను నియమించుకోవాల్సిన అవసరం ఉంద్ న్నారు. అయితే మంచి అధికారులు నియమించాలని ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆదేశించి నప్పటికీ ఉన్నతాధికారులు వాటిని పాటించ లేదన్నారు. ఇందుకు నిమ్మనపల్లి డిటిని బదిలీ చేయగా, తిరిగి అయినను నియమించాలని కోరగా, ఎమ్మెల్యే స్పందించారని అయితే సబ్ కలెక్టర్ జాప్యం చేయడమే నిదర్శన మన్నారు. అధికారంలోకి వచ్చి నాలుగు మాసాలు పూర్తయిన టిడిపి కార్యకర్త లు ఎమ్మెల్యే ని స్వేచ్ఛగా మాట్లాడే పరిస్థితి లేదన్నారు.అధిక సంఖ్యలో ప్రజలు సమస్యలతో రావడం,ఇతర కార్యక్రమాలతో బిజీగా ఉండడంతో ఈ సమస్య తలెత్తుంతోం దన్నారు దీంతో అటు నాయకులు,ఇటు కార్యకర్తలలో గందరగోళ పరిస్థితి నెలకొందన్నారు.దీనిని దృష్టిలో ఉంచుకొని ఎమ్మెల్యే జహ్ కార్యకర్తల సమస్యల ను పరిష్కరించడానికి కొంత సమయం కేటాయించాలని అభిప్రాయ పడ్డాడు. అటు ప్రజా సమస్యలకు ఇటు పార్టీ నాయకుల, కార్యకర్తలకు ఎమ్మెల్యే సమ న్యాయం చేయాలన్నారు. కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటు మహిళ కార్యదర్శి విజయమ్మ పాల్గొన్నారు.

# ఆదిత్య కళాశాలలో అంబరాన్నంటిన ఫ్రెషర్స్ డే వేడుకలు



బి.కొత్తకోట,మేజర్ న్యూస్ : పట్టణంలోని ఆదిత్య డిగ్రీ కళాశాలలో బుధవారం ఫ్రెషర్స్ డేను ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎల్.ప్రసాద్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది కళాశాలలో ఫ్రెషర్స్ డే నిర్వహించుకోవడం ఆనవాయితీ అన్నారు.ఈ ఏడాది సైతం నూతన విద్యార్థులకు గొప్పగా స్వాగతం పలికేందుకు ఫ్రెషర్స్ డేని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మదనపల్లి పట్టణానికి చెందిన ప్రకృతి వనం వ్యవస్థాపకులు ప్రసాద్ హాజరవడం చాలా సంతోషంగా ఉందని ఆయన తెలిపారు.ఇందులో భాగంగా విద్యార్థులచే సాంస్కృతిక కార్య క్రమాలు ప్రదర్శించడం అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమానికి విచ్చేసిన విద్యార్థులు వారి తల్లిదండ్రులు, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రకృతి వనం వ్యవస్థాపకులు ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి చేరుకొని నలుగురికి ఉపయోగపడేలా ఉండాలని ఆకాంక్షించారు. కష్టపడి చదివితే విజయం మీ సొంతం అవుతుం దన్నారు. కార్యక్రమంలో మదనపల్లి వెల్ విషర్స్ సంస్థ గిరీష్ పాల్గొన్నారు.

# నిరుపేదలందరికీ నివాస స్థలాలు మంజూరు చేయాలి : సిపిఐ



రామాపురం మేజర్ న్యూస్ : రామాపురం మండలంలోని నిరుపేదలం దరికీ నివాస స్థలాలు మంజూరు చేయాలని స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కేంద్రం మర్రి సుమిత్ర ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు అనంతరం తాసిల్దార్ రామాంజనేయులుకు వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా సిపిఐ రాయచోటి నియోజకవర్గం కార్యదర్శి సిద్దిగాళ్ళ శ్రీనివాసులు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలైనా నేటికీ ఇల్లు ఇళ్ల స్థలాలు లేని నిరుపేద దళిత బడుగు బలహీన వర్గాల ప్రజలు ఎంతోమంది కటిక పేదరికంతో జీవనం సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు గత ప్రభుత్వంలో ఇల్లు కాదు ఊర్లు కట్టిస్తున్నాము అని గొప్పలు చెప్పిన నాయకులు కనీసం అర్హులైన పేదలకు నివాస స్థలాలు కేటాయించడంలో ఎందుకు నిర్లక్ష్యం వహించారని ప్రశ్నించారు ఇప్పటికే మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ బంజర మాన్యాల భూములను కొంతమంది రాజకీయ పలుకుబడి కలిగిన వ్యక్తులు వారి బంధువుల పేర్లతో పదుల ఎకరాలు రెవెన్యూ అధికారుల సహకారంతో పట్టాలు పొందారన్నారు ఇప్పటికే జాతీయ రహదారి పక్కన ఉన్న సూర్యనారాయణ పురం సమీపంలో ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని వారి వ్యాపార అవసరాలకు వాడుకుంటున్నారని వీటిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి నకిలీ పట్టాలను రద్దు చేయాలని అలాగే మండల వ్యాప్తంగా ఉన్న అర్హులైన పేదలకు నివాస స్థలాలు ప్రతి కుటుంబానికి మూడు ఎకరాల సాగు భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు సురేంద్ర మహిళా సమాఖ్య మండల నాయకురాలు సుబ్బమ్మ రమణమ్మ తదితరులు పాల్గొన్నారు

# జె.ఎన్.టి.యు.ఏ సౌత్ జోన్ క్రికెట్ జట్టుకు ఆదిత్య విద్యార్థి ఎంపిక



మదనపల్లె,మేజర్ న్యూస్ : పుంగనూరు రోడ్డు నందు గల ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ సెకండియర్ విద్యార్థి కె.తేజవర్ధన్ రెడ్డి సోమవారం ఆదిశంకర ఇంజనీరింగ్ కళాశాల, గూడూరు నందు జరిగిన జెఎన్టియుఏ సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ క్రికెట్ (మెన్స్)కు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి విద్యార్థిని అభినందిస్తూ భవిష్యత్తులో క్రికెట్ క్రీడలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కళాశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు రావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ఆర్.రామ్మోహన్ రెడ్డి ప్రెసిడెంట్ ఎన్.నాగ మల్లారెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సతీష్ బాబు, ఈసీఈ హెచ్.ఓ.డి కె.వెంకట వరప్రసాద్ ఫిజికల్ డైరెక్టర్లు ఆర్.సురేంద్రబాబు, బి.మోసెస్, ప్రవీణ్ వివిధ విభా గాధిపతులు, అధ్యాపకులు తనసహచర విద్యార్థులు తేజవర్ధన్‌రెడ్డిని అభినందించారు.

# ఆధార్ క్యాంపు ను సద్వినియోగం చేసుకోండి

కలికిరి మేజర్ న్యూస్ : ఆధార్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలని కలికిరి తపాల శాఖ పోస్టు మాస్టర్ టి.సుజిత తెలిపారు. గురువారం కలికిరి తపాల శాఖ కార్యాలయంలో ఆధార్ అప్డేషన్, పేర్లు మార్పులు, చిరునామా మార్పులు, వేలు ముద్రలు, ఆధార్‌కు సంబంధించిన అన్ని మార్పులు చేర్పులు జరపడానికి ఈ క్యాంపును నిర్వహిస్తున్నామని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

# కాళరాత్రి అలంకారంలో ఉదయగిరి ఎల్లమ్మ తల్లి



రాజంపేట, మేజర్ న్యూస్  దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రాజంపేట పట్టణ శివారు మన్నూరులో వెలసిన శ్రీశ్రీశ్రీ ఉదయగిరి ఎల్లమ్మ తల్లి 7వ రోజైన బుధవారం కాళరాత్రి అలం కారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు కొర్రపాటి రవిమోహన్ స్వామి, కొర్రపాటి నవీన్ కుమార్ స్వామి అమ్మవారికి అభిషే కం, అలంకరణ, అర్చనలు గావించి భక్తుల కు తీర్థప్రసాదాలు అందించారు. ఉభయ దారులైన మన్నూరు గ్రామ వాస్త వ్యులు విజయ్ ప్రతాపరెడ్డి, అనురాధ దంప తులు అమ్మవారికి ప్రసాదాలు పంపిణీ చేశారు.

# శ్రీసరస్వతి దేవి అలంకారంలో కన్యకా పరమేశ్వరి

## - నేడు సామూహిక దుర్గాహోమం

మదనపల్లె,మేజర్ న్యూస్ : శ్రీవాసవి కన్యకాపరమేశ్వరిదేవి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శ్రీసరస్వతి దేవిగా భక్తులకు దర్శన మిచ్చారు. బుధవారం నవరాత్రి వేడుకలు ఆధ్యా త్మిక వాతావరణంలో అత్యంత వైభవంగా జరిగాయి. ప్రతి ఏటా అనవాయితీగా జరిగే దసరా వేడుకలు ఈ ఏడాది కూడ భక్తిశ్రద్దల నడుమ కొనసాగుతున్నాయి. ఈ వేడుకల్లో భాగంగా ఏడవరోజు అమ్మవారు శ్రీసర స్వతి దేవి అలంకారంలో భక్తులకు దర్శన మిచ్చారు. ఉత్సవాలలో భాగంగా రోజు సుప్రభాతం, అభిషేకము, కలశ స్థాపన, నవగ్రహా రాధన, దుర్గా సప్తశతి పారాయణం, మహా మంగళహారతి తీర్థప్రసాద విని యోగం, రోజు సాయంత్రం విశేష అలంకారంతో ప్రాకారోత్సవం కొనసాగాయి. అమ్మవారిని దర్శించు కొవడం కోసం పెద్దఎత్తున భక్తులు చేరుకొని తీర్థ ప్రసాదములు స్వీకరించి శరన్నవ రాత్రి కృపాకటాక్షానికి పాత్రలయ్యారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఓం ప్రకాష్ మాట్లాడుతూ ఆర్య వైశ్యుల ఆరాధ్యదైవమైన శ్రీకన్యకా పరమేశ్వరి అమ్మ వారి ఆలయంలో దసరా వేడుకలు శోభాయ మానంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.

**నేడు సామూహిక దుర్గాహోమం :** ఉదయం 10.30 గంటలకు  ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు దుర్గా ష్టమి సందర్భంగా వైదిక్ ధర్మసంస్థాన్ సౌజన్యంతో సాధ్విఅమృతభారతి సాన్నిహిత్యంలో మదనపల్లి ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో సామూహిక దుర్గా హోమం జరుపబడునని పేర్కొన్నారు. ఆర్యవైశ్యుల అనుబంధ సంఘాల సహాయ, సహకారంతో వేడుకలు కన్నుల పండుగగా సాగుతున్నాయని చెప్పారు. ఉత్సవాల్లో భాగంగా భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందిస్తూ అమ్మవారి దర్శనం కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నా రు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం కులబాంధవులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



# సరస్వతిదేవిగా భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు



మదనపల్లె టౌన్, మేజర్ న్యూస్ : శరన్నవరాత్రి దసరా ఉత్సవాలలో భాగంగా ఏడవ రోజు మదనపల్లె పట్టణం నీరుగట్టుపల్లె లో వెలసిన శ్రీచౌడే శ్వరి దేవి అమ్మవారు సరస్వతి దేవి అలంకారంలో భక్తులకు దర్శన మిచ్చారు. బుధవారం ఆలయంలో ఆధ్యాత్మిక పండుగ వాతావరణం లో పూజలు నిర్వహించారు. ఉదయం ఆలయానికి వచ్చిన భకు _లకు అల్పాహారాన్ని దాతలు ఉప్పు రామచంద్ర, వారి కుమారులు (రాధాకృష్ణ సిల్క్స్), మేకల పురుషోత్తం రజిని సిల్క్స్ వారు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా అధ్యక్షులు పురాణం చంద్రశేఖర్ మాట్లాడుతూ ఈ ఏడాది శర న్నవ రాత్రి ఉత్సవాలతో పాటు వార్షికోత్సవ వేడుకలను భక్తిశ్రద్దలతో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు, భక్తులు ప్రధాన కార్యదర్శి బండి పవన్‌కుమార్, కోశాధికారి రామిశెట్టి రత్నమయ్య పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి బిందె సేవ

ఒంటిమిట్ట  మేజర్‌న్యూస్ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రమైన ఒంటిమిట్ట మెయిన్ బజార్‌లో ఉన్న అమ్మవారి శాలలో బుధవారం ఏడవ రోజు మండల పురోహితులు, అమ్మవారి శాల అర్చకులు ఏలేశ్వ రం. గురుస్వామిశర్మ ఆధ్వర్యంలో ఉదయం అదనపు అర్చకులు  రామావజుల. శ్రీకాంత్ శర్మ, ఏలేశ్వరం. బాల గురునాథ శర్మ, ఏలేశ్వరం. గురు దీక్షిత్ శర్మ,కన్యకా పరమేశ్వరి మాతకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు  నిర్వహించారు. ఆర్యవైశ్య యువకులు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి బింద సేవా కార్యక్రమం చేపట్టారు. అనంతరం అమ్మవారికి మహా నివేదన,మంగళహారతి తీర్థ ప్రసాద వినియోగము నిర్వహించడం జరిగింది. ఆర్యవైశ్యులు భక్తిశ్రద్ధలతో ఆలయానికి వచ్చి అర్చకులు అమ్మవారికి నిర్వహించే పూజా కార్యక్రమాల్లో పాల్గొని మంగళ హారతి తీర్థప్రసాదాలు స్వీకరించారు. సాయంత్రం సరస్వతి దేవి అలంకారంలో శ్రీ వాసవి కనకా పరమేశ్వరి మాత ఆలయానికి వచ్చిన భక్తులకు దర్శన భాగ్యాలు కల్పించింది.



# చిట్వేలిలో సరస్వతీ దేవి అలంకరణలో అమ్మవారు



చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం దసరా ఉత్సవాలు అంగరంగ వైభవంగా చిట్వేలి లో జరుగుతూ ఉన్నాయి  అమ్మవారి శాలదేవాలయ పరిసర భాగం అద్భుత దీపాలంకరణతో భక్తులను కనివిందు చేస్తుంది ఒక్కొక్క రోజు అమ్మవారు  ఒక్కొక్క రకంగా అమ్మవారి దర్శనమిస్తూ భక్తులకు  దర్శనమిస్తున్నారు దసరా వచ్చిందంటే ఉత్సవాలు సంతోషంగా ఆనందంగా జరుపుకుంటారు  చెడును పూర్తిగా తొలగించి మంచిని మాత్రమే ప్రజలకు ప్రసాదించాలని అమ్మవారిని భక్తాదులు నిర్వాహకులు కోరుచూ ఘనంగా ఉత్సవాలు నిర్వహిస్తారు ఈరోజు గ్రామంలో బిందోత్సవం వైభవంగా వీధులవెంబడి తిరగడం జరిగింది తర్వాత ఉభయ దాతలు వల్లంకొండు సత్యనారాయణ స్వామివారికి తీర్థప్రసాదాలు అందించడం జరిగింది తర్వాత గుడిలో అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించారు నేడు అమ్మవారు సరస్వతీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిస్తున్నారు

# ఎగ్జిబిషన్‌లు సృజనాత్మక ఆలోచనలను చిగురింపజేస్తాయి

### జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి



కడప కలెక్టరేట్, మేజర్‌న్యూస్: పిల్లల్లో సృజనాత్మక ఆలోచనలు చిగురింపజేయడానికి స్పేస్ వీక్ -2024" లాంటి ఎగ్జిబిషన్ లు ఎంతో దోహదం డుతాయని. జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి పేర్కొన్నారు.కడప నగర సమీపం లోని కేఎస్ఆర్ఎం ఇంజి నీరింగ్ కళాశాలలో ఇస్రో, కేఎస్ఆర్ఎం విద్యాసంస్థల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన "ఇస్రో స్పేస్ వీక్ -2024" ముగింపు కార్యక్రమా నికి జిలా కలెక్టర్ శివశంకర్ లోతేటి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రసంగిం చారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా.. షార్ డిప్యూటీ డైరెక్టర్ రమేష్ బాబు, ఏపీపీబి జోనల్ ఆఫీసరు ఎస్.ఎస్. మురళి, షార్ ఎస్డిఎస్సీ జీఎం వి. కృతి వాసన్ లు హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. స్పేస్ వీక్ లాంటి ఎగ్జిబిషన్ వల్ల పిల్లల్లో సృజనాత్మక ఆలోచనలు చిగురిస్తాయన్నారు. సరి కొత్త ఆలోచనలు. శాస్త్ర సాంకేతికత పురోభివృద్ధి, పరిణా మాలకు నాంది. పలు కుతాయన్నారు. విద్యార్థుల్లో వెలిగే ప్రతి చిన్నపాటి ఐడియా కూడా వారి ఆలోచనా విధానం పరిశోధన వైపు అడుగులు వేయడం సాధ్యం అవుతుంద న్నారు. ఈనెల 7వ తేదీ నుంచి 9 వరకు జరిగిన వరల్డ్ స్పేస్ వీక్- 2024 కార్యక్రమంలో భాగంగా స్పేస్- వెదర్ చేంజ్ అనే థీమ్ తో వర్క్ షాప్, సైన్స్ ఎగ్జిబిషన్, ఎలక్యూషన్, ఎస్సే రైటింగ్, షార్ట్ ఫిల్మ్. సైన్స్ నమూనాలు ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ప్రైవేట్ అండ్ గవర్నమెంట్ స్కూల్స్ నుం చి 9948 విద్యార్థులు, 25 మంది ఇస్రో సైంటిస్టుల సహాయ సహకారాలతో విజయవంతం చేయడంపై జిల్లా కలెక్టర్ అభినందించారు. వివిధ అంశాలపై జరిగిన కాంపిటీషన్స్ విజేతలుగా నిలిచిన విద్యార్థిని విద్యార్థులకు జిల్లా కలెక్టర్ జ్ఞాపకలు, సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కేఎస్ఆర్ఎం ప్రిన్సి పాల్ డాక్టర్ వి.ఎస్.ఎస్. మూర్తి, వైస్ ప్రిన్సిపల్ టీ.ఎన్ ప్రసాద్, కల్చరల్ క్లబ్ కోఆర్డినేట్ డాక్టరు వీర శంకర్, కాలేజ్ ఎన్.ఎస్.ఎస్. కోఆర్డినేట్ సురేష్ బాబు, కమిటీ మెంబెర్స్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వాలంటీర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి




గోపవరం, మేజర్‌న్యూస్:ఏపీ ప్రజా గ్రామ వార్డ్ వాలంటరీ స్టేట్ అసోసి యేషన్ సిఐటియు అనుబంధంగా గ్రామ వార్డు వాలంటీర్ల సమస్యలు పరిష్క రించాలని రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా బద్వేల్ పట్టణంలో జిల్లా పరిషత్ హై స్కూల్ దగ్గర నుండి పట్టణంలో ర్యాలీ నిర్వహించి ఆర్డిఓ కార్యాలయం ఎదుట నిరసన తెలియజేసి సీనియర్ అసిస్టెంట్‌కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్ర అధ్యక్షులు వెంకట్ సిఐటియు జిల్లా అధ్యక్షులు కామనూరు శ్రీనివాస్ రెడ్డి జిల్లా కార్యదర్శి కే శ్రీనివాసులు డివైఎఫ్ఐ జిల్లా అధ్య క్షులు ముడియం చిన్ని, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయ్ కుమార్‌లు మాట్లాడుతూ బద్వేల్ మున్సిపాలిటీ పనిచేస్తున్న వాలంటీర్లకు నాలుగు నెలల వేతన బకాయిలు పెండింగ్లో ఉన్నాయని దానికి కారణం మున్సిపల్ కమిషనర్ తంబు పడలేదని ఒకసారి మరొకసారి బడ్జెట్ లేదని ఇలాంటి కుంటి సాకులు చెప్పుకొని ఇతర అవసరాలకి ఆ డబ్బులు వాడుకున్నారన్నారు తక్షణం మా డబ్బు లు మాకు ఇవ్వకపోతే మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని వారు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వాలంటరీలగా పనిచేస్తున్న కడప జిల్లాలో పదివేల ఎనిమిది వందల తొంబై మందిని తొలగిం చడం దారుణం అన్నారు. వీరందరినీ తిరిగి తీసుకోవాలని కోరారు నూతన ప్రభు త్వం కూటమి ప్రభుత్వం ఆరోజు ఏదైతే ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ఆ మేరకు అందరికీ ఉపాధి చూపించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమం లో సిఐటి యు జిల్లా కార్యదర్శి కే.నాగేంద్రబాబు వాలంటరీల సంఘం జిల్లా అధ్యక్షులు మహమ్మద్ రఫీ, నియోజకవర్గ ఇన్చార్జి సాదిక్ మహేంద్ర సురేష్ కవిత డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే మస్తాన్ షరీఫ్, ఎస్.కె ఆదిల్ ఉపా ధ్యక్షులు యువరాజ్ ఎస్.కె ఖలీల్, మహిళా కో కన్వీనర్ ఎస్కే ఫాతిమా, మాఫిర తదితర వాలంటీర్లు పాల్గొన్నారు.

# శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి సన్నిధిలో ఎమ్మెల్యే పుట్టా



బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలోని అమ్మవారి శాల లో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరుని మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ దర్శించుకున్నారు. బ్రహ్మంగారిమఠం ఆర్యవైశ్యులు ఆలయ మర్యా దలతో ప్రత్యేక స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆయన సన్మానించారు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి తెలుగుదేశం పార్టీ మండల నాయకులు ముడు మాల పోలిరెడ్డి, ఎస్సార్ శ్రీనివాసులురెడ్డి, సాంబ శివారెడ్డి, పూజ శివ యాదవ్, మేకల సుధాకర్, బోల శీను,అమ్మవారి శాల అధ్యక్షుడు కృష్ణమూర్తి, పబ్బతి నాగేశ్వరరావు, ముచ్చర్ల శేషయ్య, సుంకు నాగేశ్వరావు, పత్తి వెంకటేశ్వర్లు, యు వజన అధ్యక్షుడు యాదల వెంకటసుబ్బయ్య, బింగి సురేంద్ర , దుగ్గిశెట్టి వెం కటేశ్వర్లు,సుంకు సురేష్, అమరావతి బ్రహ్మం, మాకం సుధాకర్ తదితరులు ఉన్నారు.

# రెండు ఇసుక ట్రిప్పర్లు స్వాధీనం



గోపవరం, మేజర్‌న్యూస్: బుధవారం రోజు నెల్లూరు జిల్లా మర్రి పాడు మండల పరిధి లోని సోమశిల నది నుండి ఎటువంటి బిల్లులు లేకుండా అక్ర మంగా ఇసుక తరలిస్తున్న నెల్లూరు జిల్లా కలువాయి కి చెందిన రెండు ట్రిప్పర్ల లను గోపవరం మండలం పిపి కుంట చెక్పోస్ట్ వద్ద స్వాధీన పరుచుకొని సంబంధిత డ్రైవర్లపై మరియు ఓనర్ల పై కేసు నమోదు చేసి,అరెస్టు చేసినట్లు బద్వేల్ రూరల్ సీఐ నాగభూషణ్ తెలిపినారు. ఈ దాడుల్లో బద్వేల్ రూరల్ పోలీస్టేషన్ ఇంచార్జి ఎస్సై రామకృష్ణ పాల్గొన్నారు.

# అమ్మవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే విజయమ్మ



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్: దసరా పండుగ ఉత్సవాల్లో భాగంగా పోరుమామిళ్లలోని శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయం లోని అమ్మవారిని బుధ వారం బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మాజీ శాసనసభ్యురాలు విజ యమ్మ దర్శించుకోవడం జరిగింది. ఆలయ కమిటీ సభ్యులు ఆమెను మర్యాద పూర్వకంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు ప్రసాద్, పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్, మండల టిడిపి మాజీ అధ్యక్షుడు కొండ కృష్ణారెడ్డి, సీత వెంకటసుబ్బయ్య, హెూండా షోరూం రవి, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# అరటి విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ విధానం



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్: పులివెందుల లోని "ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాల" వారు "అరటి విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ విధానం" అంశం మీద ఒక రోజు శిక్షణా కార్యక్రమం చిన్నరంగాపురం గ్రామం, పులివెందుల మండలంలో నిర్వహించారు. శిక్ష ణా కార్యక్రమ సమన్వయకర్త ఇంజనీర్ నజ్మా అరటి విలువ ఆధారిత ఉత్పత్తులు అంశం మీద సవివరంగా ప్రసంగించారు. పులివెందుల అరటి రకం గ్రాండ్ నైన్ చిప్స్ తయారీకి అనుకూలమని అన్నారు. అరటి నుండి స్మూతీ, చిప్స్, అరటి తో మిల్లెట్ కేక్ తయారు చేయు విధానాలు గ్రామ స్థులకు మెళుకువలు వివరించారు. కళాశాల విద్యార్థులు అరటి పండు మిల్క్ షేక్ స్వయంగా కార్యక్రమంలో చేసా రు. ఈ సందర్భంగా అధ్యాప కుడు డాక్టర్ సాయి శ్రీనివాస్ మాట్లాడుతూ కళాశాలలో అరటి మీద చేసి న విలువ ఆధారిత ఉత్పత్తుల గు రించి గ్రామస్థులకు వివరించారు. కార్య క్రమంలో మూడవ సంవత్సర విద్యార్థిని పి. భవాని అరటి లో ఉన్న పోషక విలువలు మరియు విలు వ ఆధారిత ఉత్పత్తుల ఉపయోగాలు గురించి గ్రామస్థులకు తెలియచేయటం జరిగింది. ఈ సందర్భంగా శిక్షణా కార్య క్రమ కరపత్రం శిక్షణా కార్యక్రమ సమన్వయకర్త నజ్మా,అధ్యాపకురాలు డాక్టర్ నివేదిత చేతుల మీదుగా విడుదల చేసారు. ఈ కార్యక్రమంలో శిక్ష ణా కార్యక్రమ సమన్వయకర్త ఇంజనీర్ నజ్మా, అధ్యాపకులు డాక్టర్ నివే దిత, డాక్టర్ సాయి శ్రీనివాస్, ఎన్. వి. సుబ్బారెడ్డి, పీ.డి డాక్టర్ రాజశేఖర్, గ్రామ రైతులు, గ్రామస్థులు, కళాశాల విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ధర్మ,అధర్మాల సంఘర్షణే మహాభారతం

### తితిదే ధర్మప్రచార ప్రవచకులు చాపాడు వెంకట సుబ్బారెడ్డి



బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ :ధర్మ, అధర్మాల సంఘర్షణలో అంతిమంగా ధర్మానిదే విజయం సిద్ధి స్తుందని నాటి మహాభారతం ఉద్దేశ మని తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మ ప్రచార పరిషత్ యొక్క ప్రవచ కులు సివి సుబ్బారెడ్డి తెలిపారు. బుధ వారం రెండవ రోజు మండల కేంద్రం లోని మద్దిరెడ్డిపల్లె రామాలయంలో తితిదే.ధర్మ ప్రచార మండలి కడప ప్రోగ్రాం అసిస్టెంట్ గోపీనాథ్ పర్య వేక్షణలో మహాభారతం యొక్క సారంశాలను సుధీర్ఘంగా ప్రసంగిస్తూ పాం డవులు ధర్మా నికి, కౌరవులు అధర్మానికి ప్రతీకులని,మహాభారతంలో మానవులకు సంబంధించిన జీవిత పాఠాలెన్నో అందులో పొందుపరి చాయన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు రామచంద్రారెడ్డి, మద్దిరెడ్డి, రమణయ్య, బండిశ్వర్ రెడ్డి, పార్వతమ్మ, ఆదిలక్ష్మమ్మ, రమణమ్మతో పాటు పలువురు మహిళా భక్తులు పాల్గొన్నారు.

# కన్నెలవాగు చెరువు జలాలకు పూజలు నిర్వహించిన మైదుకూరు ఎమ్మెల్యే



ఖాజీపేట, మేజర్‌న్యూస్ : ఖాజీపేటలో బుధవారం రోజున తెలుగు గంగ కెనాల్ నుండి కన్నెల వాగు చెరువుకు మైదు కూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆధ్వ ర్యంలో మండలంలోని టిడిపి నాయకుల తెలుగు తమ్ముళ్లు రైతుల సమక్షంలో నీటిని విడుదల చేశారు, ఈ సందర్భంగా కన్నెల వాగు చెరువుకు నీటిని విడుదల చేయడంతో రైతులు తెలుగు తమ్ముళ్లు ప్రజలు ఆనందాన్ని వ్యక్తపరిచారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఖాజీపేట టి.డి.పి మండల అధ్యక్షుడు తిప్పిరెడ్డి.లక్ష్మిరెడ్డి మామిళ్ళ.కృష్ణారెడ్డి పుల్లయ్య నాయుడు రామానాయుడు కమలాపురం. ఫరూక్ అహ్మద్ మండలంలోని పలువురు టిడిపి నాయకులు రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## బ్రాహ్మణపల్లి మాలేగంగమ్మ ఆలయంలో శరన్నవరాత్రి వేడుకలు

పులివెందుల రూరల్, మేజర్‌న్యూస్: పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో మాలేగంగమ్మ దేవాలయం నందు నవరాత్రి దసరా ఉత్సవాలు ప్రారంభమైనవి 7రోజు ఉదయం మాలే గంగమ్మ తల్లి మహాలక్ష్మి దేవిగా అలంకరించి పూజలు నిర్వహించడం జరిగిందని అవార్డు కౌన్సిలర్ మూలి మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా అమ్మవారు మహాలక్ష్మి దేవిగా దర్శనం ఇచ్చారు. నేటి నుండి 12వ తేదీ వరకు నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. కావున బ్రాహ్మణ పల్లె గ్రామ ప్రజలు, పట్టణ ప్రముఖులు అమ్మవారిని దర్శించుకుని ప్రసాదాలు స్వీకరించవలసిందిగా కోరారు.

## ఐటిఐలో సరస్వతి పూజ



వేంపల్లె, మేజర్‌న్యూస్: స్థానిక కందుల ఓబుల్ రెడ్డి చారిటీస్ ఐటిఐలో సరస్వతి దేవి పూజ నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ ప్రసాద్ రావు పేర్కొన్నారు. బుధవారం ఐటిఐలోని అన్ని ట్రేడులలో విద్యార్థులు పాల్గొన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ నాయుడు, చంద్రశేఖర్, ఉత్తమారెడ్డి, వెంకటరెడ్డి, అమర్నాథరెడ్డి, నాగరాజు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## చిత్ర కళాకారుల ప్రతిభ అసామాన్యం



కడప కల్చరల్ మేజర్ న్యూస్: పెయింటింగ్ ఆర్టిస్టుల ప్రతిభా పాటవాలు నిరుపమానం ఎంతో ఓపికతో అద్భుతమైన కళాఖండాల కు ప్రతిరూపం ఇచ్చారని జిల్లా నాలుగవ అదనపు సెషన్స్ జడ్జి, ఫ్యామిలీ కోర్టు జడ్జి షేక్ ఇంతియా జ్ అహ్మద్ అన్నారు.బుధవారం నగరంలోని ఎన్జీవో కాలనీలో కళాకృతి ఆర్ట్ గ్యాలరీ, ఆర్ట్ ఎగ్జిబిషన్ ను ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.జ్యోతి ప్రజ్వలన అనంతరం జడ్జి మాట్లాడుతూ స్వతహాగా పెయింటింగ్ ఆర్టిస్టు అయిన డాక్టర్ మాధవి ఆర్ట్ గ్యాలరీ ఏర్పాటు చేయడం సంతోషకరమ న్నారు.పలువురు ప్రముఖ చిత్ర కళాకారుల పెయింటింగ్స్ ప్రదర్శన కు చక్కటి వేదిక ఏర్పాటు చేశారని నిర్వాహకులను అభినందించా రు.అనంతరం కళాకృతి ఆర్ట్ గ్యాలరీ ఫౌండర్ డాక్టర్ ఎస్.మాధవి మాట్లాడుతూ ఆర్ట్ గ్యాలరీ ఏర్పాటు కు సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞత లు తెలిపారు.తాన్జోర్ పెయిం టింగ్స్, కాన్వాస్ పెయింటింగ్స్,బ్రాస్ ఆర్టిస్ట్రీ,హ్యాడీక్రాఫ్ట్ అందుబాటు లో ఉంటాయని చెప్పారు. ప్రముఖ సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ ఎస్.సుబ్రమణ్య రావు మాట్లాడు తూ కళ అనేది ఏదైనా వారి నైపుణ్యాలను సూచిస్తుందన్నారు. చిత్ర కళాకారుల సృజనాత్మ కత,ప్రతిభ ప్రతి పెయింటింగ్ లోను స్పష్టంగా కనిపిస్తోందని కొనియా డారు.అనంతరం చిత్రకారులు భాస్కరరెడ్డి,శేర్వాని,ఆనంద ప్రసాద్ వెంకటేష్, మృత్యుంజయ రావు, గిరిచరిత, శ్రీనులను శాలువాతో సత్కరించి జ్ఞాపిక ను అందజే శారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ రామముని రెడ్డి, న్యాయవాది డి. లక్ష్మీనారాయణ, ప్రముఖ వైద్యులు వై.వి సుబ్బారెడ్డి, డా.సుబ్బారావు,డా.శ్రీదేవి,డా.కళావతి,ఇండ్ కెమి హెల్త్ స్పెషాలిటీస్ మేనేజర్ జెట్టి విశ్వనాథ్,శ్రీ సాయి నర్సింగ్ హోం సిబ్బంది బాషా,పల్లవి పాల్గొన్నారు.

## పూర్వపు విద్యార్థుల కలయిక మరువలేని జ్ఞాపకాలు



పులివెందుల రూరల్, మేజర్‌న్యూస్ : పూర్వ విద్యార్థుల కలయిక అపూర్వంగా సాగింది పులివెందుల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1997 99 సంవత్సరంలో చదివిన పూర్వ విద్యార్థులు బుధవారం కదిరి రోడ్డు సమీపంలో ఉన్న విజయ గార్డెన్ నందు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పటి గురువులైన ప్రిన్సిపల్ అంకిరెడ్డి అధ్యాపకులైన కృష్ణయ్య సుబ్బరాయుడు నారాయణరెడ్డిను పూలమాలవేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ప్రిన్సిపల్ అంకిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఎవరైనా కష్ట పడి చదివితేనే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారన్నారు. 25 సంవత్సరాల తర్వాత అప్పటి విద్యార్థులు ఒకే చోటు కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. అనంతరం పూర్వ విద్యార్థులు అందరూ కలిసి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. గురు విద్యార్థులందరూ ఆనందంగా ఒకరికి ఒకరు అప్పటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. కార్యక్రమంలో శ్యాంసుందర్ నాయుడు సురేష్ రెడ్డి ప్రతాప్. సురేంద్ర ప్రసాద్ సూర్యనారాయణ రమేష్ సుధాకర్‌తో పాటు నాగమణి ప్రమోద సునీత అమరావతి. ప్రశాంతి శకుంతల అరుణ దీప. తోపాటు పురుగు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ముద్దనూరు 6వ వార్డు పై వైద్యాధికారుల ఫోకస్

### జ్వరాల స్థితిగతులపై పరిశీలన



ముద్దనూరు మేజర్‌న్యూస్: ముద్దనూరు పట్టణంలోని ఆరవ వార్డుపై వైద్యాధికారులు ఫోకస్ పెట్టి, ఈ ప్రాంతంలోని జ్వరాల స్థితిగతుల పైన ముమ్మర పరిశీలన కార్యక్రమాన్ని చేపట్టారు. ముద్దనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రభుత్వ వైద్యురాలు కరిష్మా, ప్రభుత్వ వైద్యుడు శ్రీకాంత్ ల ఆదేశాల మేరకు ముద్దనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికార సిబ్బంది ముదునూరు ఆరో వార్డుపై ప్రత్యేక పరిశీలన కార్యక్రమాన్ని చేపట్టారు. డెంగ్యూ జ్వరం కలిగించే దోమలు పుట్టి పెరగడానికి కారణమైన వాటిని వెతికి నిర్మూలన చర్యలను చేపట్టారు. ఇటీవల కాలంలో ఈ వార్డులో మొత్తం నలుగురికి డెంగు జ్వర క్షణాలు కనిపించిన విషయం తెలిసిందే. ఈ జ్వరాలకు కారణమైన దోమలను నివారించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. మలేరియా సబ్ యూనిట్ అధికారి లక్ష్మయ్య, ముద్దనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఆరోగ్య విస్తరణ అధికారి శ్రీనివాస్ రెడ్డి లు ఇక్కడి ఆరవ వార్డుకు వచ్చి దోమల లార్వా పై సర్వే కార్యక్రమాన్ని పరిశీలించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని గ్రామపంచాయతీ అధికారులకు తెలియపరిచారు. ఆరో వార్డులోని మొత్తం 25 ఇళ్లల్లో దోమల లార్వే సర్వే కార్యక్రమాన్ని పరిశీలించారు. అలాగే ఫీవర్ సర్వే కార్యక్రమంలో భాగంగా దోమల వృద్ధికి కారణమైన తొట్లు, కుండలు, కూలర్స్, పరిశీలించి, లార్వా ఉన్న తొట్లల్లో , కుండలలో అబేట్ ద్రావణం చల్లించి శుభ్రం చేయించినట్లు తెలిపారు. గతంలో జ్వరాలు సోకిన వారికి జాగ్రత్తలను తెలిపినట్టు వివరించారు. అలాగే నీరు నిల్వ ఉన్న కాలువను పరిశీలించి ఆ కాల్వలో దోమ లార్వాలు వృద్ధి కాకుండా తగు జాగ్రత్తలను తీసుకునే ఏర్పాటు చేయిస్తా మన్నాను. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ శోభకుమారి, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిందె సేవ కార్యక్రమం



పులివెందుల, మేజర్‌న్యూస్: పులివెందుల పట్టణములో బుధవారం బిందె సేవా కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. దసరా ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయ కమిటీ, ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య మహిళా మండలి సంఘం, దసరా ఉత్సవ కమిటీ, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్- వనిత క్లబ్, ఆవోపా సలహా సంఘం, వాసవి ఫంక్షన్ హాల్ కమిటీ, ఆర్యవైశ్య వైకుంఠ సేవా కమిటీ, ఆలయ ప్రధాన అర్చకులు శంకర యోగి నవీన్ కుమార్ శర్మ ఆధ్వర్యంలోఈ కార్యక్రమం నిర్వహిం చారు. ప్రతి యేటా దేవి శరన్నవ రాత్రుల కార్యక్రమంలో భాగంగా బిందె సేవా కార్యక్రమం నిర్వహించడం ఆనావయితీ. ఈ క్రమంలో బుధవారం యువకులు నియమ నిష్టలతో ఉపవాసం దీక్షలతో సంప్రదాయబద్ధంగా భక్తి శ్రద్ధలతో ఈ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు కొత్త రవికుమార్ కార్యదర్శి పట్టాభి రామయ్య, వాసవిక్లబ్ అధ్యక్షుడు సగళ మహేంద్ర, ఆవోపా అధ్యక్షుడు దినేష్ సంఘ నాయకులు కామిశెట్టి త్రివేణి కుమార్ మిట్ట కరుణాకర్ మిట్ట శ్రీహరి మేడ హరి, వాసవి పంక్షన్ హాలు కమిటీ కార్యదర్శి కాంబోజి గంగాధర, మిట్ట రామ్మో హన్ రావు, మేడ సాయిబాబా, టీచర్ మేడ హరిచంద్ర ప్రసాద్, సుబ్ర హ్మణ్యం, పెనుజూరు నాగభూషణం, వాసవి క్లబ్ జోనల్ చైర్ పర్సన్ నాగ భూషణం, మేడా రమణయ్య, వాసవి కాలనీ వినోద్ సోము తదితరులు పాల్గొన్నారు.

## నేరాలకు పాల్పడే దొంగ అరెస్ట్

### రూ.6.5 లక్షల విలువైన బంగారు ఆభరణాల స్వాధీనం

(మొదటి పేజీ తరువాయి)

పోలీస్ స్టేషన్ నందు ఒక కేసు, మొత్తం 14 నమోదు అయినట్లు కానీ నేరాలకు పూర్తిగా అలవాటు పడ్డ ఈ ముద్దాయి ఈనెల ఐదో తారీకు ఎన్జీవోకాలనీలోని స్వరాజ్యలక్ష్మి అనే ఆవిడ యొక్క ఇంట్లోకి ఎవరు లేనప్పుడు తాళం పగల కొట్టి లోపలికి వెళ్లి ఆ ఇంట్లో ఉండిన సుమారు 83 గ్రాముల అనగా 4,10,000 విలువైన బంగారు ఆభరణాలను దొంగిలించుకుని పోయినట్లు, ఆ సంఘటనపై చిన్నచౌకి పోలీస్ స్టేషన్లో 339/2024 గా కేసు నమోదు చేయబడినది. అదే విధంగా ఏడో తారీఖు కూడా కడప నగరంలోని ఎన్జీవో కాలనీలో ఒక అప్-స్టైయిర్‌లో ఒక ముసలి ఆవిడ ఒంటరిగా ఉండడం గమనించి బాడుగ ఇంటి కోసం విచారిస్తున్నట్లుగా నటిస్తూ ఆవిడ దగ్గరకు వెళ్లి మంచి నీళ్లు కావాలని అడిగి, ఆమె మంచినీళ్లు తెచ్చి ఇచ్చేలోగానే సదరు ముసలావిడ తన పరుపు తలగడలో దాచుకొని ఉండిన ఒక కవర్లోని బంగారు ఆభరణాలను దొంగిలించి అక్కడి నుండి పారిపోయినట్లు సదరు నేరంపై ఆ వృద్ధురాలు కూతురైన ఇచ్చిన ఫిర్యాదు పై చిన్న చౌక్ పోలీస్ స్టేషన్ క్రైమ్ నెంబర్ 341/204 గా కేసు నమోదు కాబడినట్లు, ఈ రెండు కేసులలోనూ పోలీస్ లు ముద్దాయి కోసం వెతుకుతూ ఉండగా ఇన్స్పెక్టర్ తేజ మూర్తికి 08.10.2024వ తారీకు రాబడిన సమాచారంలో ఈ కేసులో ముద్దాయి ఉనికి గురించి తెలియడంతో వెంటనే రెవెన్యూ అధికారులు, తన సిబ్బందితో కలిసి హుటాహుటిన ఔటర్ రింగ్ రోడ్డుకు చేరుకున్న ఇన్స్పెక్టర్ అక్కడ అనుమానాస్పద పరిస్థితుల్లో తచ్చాడుతున్న, పై ముద్దాయిని పట్టుకుని విచారించగా అతడు పై రెండు నేరాలు కూడా తానే చేసినట్లు ఒప్పుకున్నాడు. ఈ వ్యక్తి వద్ద నుంచి మొత్తం రెండు కేసులలోని 6.5 లక్షల రూపాయల విలువైన, సుమారు 135 గ్రాముల బరువైన బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకొని ముద్దాయిను అరెస్టు చేసినట్టుగా తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐ ఈ కేసులో సమర్థంగా పనిచేసిన ఎస్ ఐ రవి కుమార్, తన సిబ్బంది వేణు గోపాల్, శివ కుమార్, ఖాదర్ హుస్సేన్, ఓబులేసు, రంతు బాష, సుధాకర్, నాగరాజు, గోపాల్, ఉమా మహేశ్వరీలను అభినందించారు.

## కలసపాడు మండల తహశీల్దార్‌గా మధురవాణి



కలసపాడు, మేజర్‌న్యూస్ : కడప జిల్లా వ్యాప్తంగా మండల రెవెన్యూ తాసిల్దార్ల బదిలీల ప్రక్రియలో భాగంగా జిల్లా కలెక్టర్ లోతేటి శివ శంకర్ ఆదేశాల మేరకు బుధవారం కలసపాడు మండల రెవిన్యూ కార్యాలయంలో తహశీల్దారుగా జి.వి మధురవాణి బాధ్యతలు చేపట్టినారు. గతంలో ఈమె దువ్వూరు తాసిల్దారుగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై దృష్టి సారిస్తామన్నారు.. ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే సత్వరమే పరిష్కరించే విధంగా కృషి చేస్తామన్నారు.

# ఎస్ వి ఈ పి పథకంతో మహిళలు లక్ష అధికారులే

### ప్రాజెక్ట్ డైరెక్టర్ సత్యనారాయణ




తంబళ్లపల్లే, మేజర్ న్యూస్ తంబళ్లపల్లె నియోజకవర్గం లోని ఆరు మండలాల మహిళా సంఘాలు (ఎస్ వి ఈ పి) స్టార్టప్ విలేజ్ ఎంటర్ ప్రెండ్షిప్ ప్రోగ్రాం ద్వారా భవిష్యత్తులో లక్షధికారులు కావడం ప్రభుత్వ లక్ష్యమని ప్రాజెక్ట్ డైరెక్టర్ సత్యనారాయణ పిలుపునిచ్చారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో ఏపీఎం గంగాధర్ ఆధ్వర్యంలో ఆరు మండలాల ఏపీఎంలు, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు, సీఆర్పీలు, వివో లీడర్ల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పిడి మాట్లాడుతూ ఈ ప్రాజెక్టు అన్నమయ్య జిల్లా లో పూర్తిగా వెనుకబడిన తంబళ్లపల్లె నియోజకవర్గం వర్గాన్ని ఎంచుకున్నారని నాలుగేళ్లపాటు ఈ ప్రాజెక్టు ద్వారా మహిళలు చిన్న చిన్న వ్యాపారాలు, తన స్థాయిలో అభివృద్ధికి చేసుకునే వ్యాపారాల ద్వారా రుణాలు పొంది సద్వినియోగం చేసుకొని ఆర్థిక అభివృద్ధి సాధించి భవిష్యత్తులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశించిన ప్రతి మహిళ లక్షాధికారి అయ్యేంతవరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు, అనంతరం సెర్ఫ్ డైరెక్టర్ శేఖర్ మాట్లాడుతూ ఆరు మండలాల్లోని ప్రతి మహిళ సభ్యురాలు ముందస్తుగా రూటు సౌకర్యం కోసం సీఆర్పీలు, సీసీలు, వివో ల దృష్టికి తీసుకెళ్లి తనకు నచ్చిన వ్యాపారాలు చేసుకోవాలని సూచించారు. నియోజకవర్గంలోని మహిళా సంఘాలు ఈ చక్కటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అధికారుల సహకారంతో రుణాలు పొంది సకాలంలో చెల్లించి లక్ష అధికారులుగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల సమైక్య అధ్యక్షురాలు రామలక్ష్మమ్మ, ఆరు మండలాల ఏపీఎంలు, సీసీలు, సీఆర్పీలు, వివో లీడర్లు, సంఘమిత్రలు పాల్గొన్నారు.

# చిరుత పులి సంచారం భయం గుప్పెట్లో చెర్లోపల్లి ప్రజలు

### తక్షణమే అప్రమత్తమైన అటవీశాఖ అధికారులు



చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం చెర్లోపల్లి గ్రామంలోని ప్రజలు రెండు రోజుల నుండి రాత్రిపూట భయం భయంగా గడుపుతున్నారు వివరాలలోకి వెళితే ఆ గ్రామము పరిసరాలు అడవి ప్రాంతానికి దగ్గరగా ఉండడంతో చిరుతపులి ఆ గ్రామములో ఉన్న మేకల దొడ్డిలోనికి వచ్చి ఓ మేకను సంహరించినట్లు గ్రామస్తులు తెలియ జేస్తున్నారు తక్షణమే ఆ గ్రామస్తులు అటవీ శాఖ అధికారులకు సమా చారం ఇవ్వగా తక్షణమే స్పందించిన మండల స్థాయి ఉన్నత అధికారులు ఆ గ్రామా న్ని పరిశీలించి ఆ గ్రామ ప్రజలకు ధైర్యం చెబుతూ ఎటువంటి పరిస్థితుల్లో రాత్రిపూట మీరందరూ అప్రమత్తంగా ఉండాలని ఏదైనా సరే సమాచారం వస్తే వెంటనే తమకు తెలియజేయాలని వారు తెలియజేయడం జరిగింది అలాగే తమ ప్రొటెక్షన్ వాచర్లు రాత్రిపూట గస్తీ ఏర్పాటు చేస్తామని వారు అప్రమత్తంగా ఉంటారని గ్రామస్తులు భయపడాల్సిన అవసరం లేదని వారు తెలియజేశారు. గ్రామస్తులు మాట్లాడుతూ ముందు రోజు మేకను సంహ రించడం జరిగిందని మరుసటి రోజు కూడా గ్రామ పరిసరాల్లో చిరుత పులి సంచరిస్తూ ఉందని అందువల్ల రాత్రిపూట భయం భయంగా కాలం గడప వలసి వస్తుందని తక్షణమే ఉన్నత స్థాయి అధికారులు స్పందించి చిరుత పులి భారీ నుండి తమను కాపాడాలని వారు కోరడం జరిగింది

# పీలేరు మార్కెట్ కమిటీ చైర్మన్‌గా పురం రామ్మూర్తి



పీలేరు మేజర్ న్యూస్ పీలేరు వ్యవసాయమార్కెట్ కమిటీ చైర్మన్ గా బీసీ కులానికి చెందిన పురం రామ్మూర్తిని ప్రభుత్వం నియమించినది. పురం రామ్మూర్తి 30 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీలో క్రియాశీలక సభ్యుడిగా పార్టీకి ఎంతో సేవ చేశారు రెండేళ్ల కిందట రామ్మూర్తిని చంద్ర బాబు నాయుడు బీసీ సంఘం (ఈ.డిగా) రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియ మించారు. ఇది ఇలా ఉండగా రామ్మూర్తి 10వ వ్యవసాయ మార్కెట్ చైర్మన్‌గా బాధితులు స్వీక రించనున్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో టిడిపి అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి గెలుపు కోసం తీవ్రంగా కృషి చేశారు. ఆయన కృషిని గమనించిన కిషోర్‌కుమార్‌రెడ్డి ఈ పదవిని ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు, నల్లారి కిషోర్ కుమార్ రెడ్డికు రామ్మూర్తి ధన్యవాదాలు తెలిపారు.

# నిత్యావసర సరుకులు పంపిణీ




మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : గుంపు రామ కృష్ణయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు గుంపు శివ శంకర్, కుటుంబ సభ్యులు బుధవారం పలమ నేరు పరిసర ప్రాంతాల్లో ఉన్న 50 యానాది కుటుంబాలకు నిత్యవసర సరుకుల్ని ధాత్రి ఫౌండేషన్ ద్వారా అంద జేశారు. సరుకులు స్వీకరిం చిన యానాది కుటుంబాలు గుంపు శివశంకర్ కుటుంబానికి, ధాత్రి ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ధాత్రి వ్యవస్థాపకులు డాక్టర్ స్వాతి చక్రపాణి మాట్లాడుతూ గుంపు శివశంకర్ కుటుంబ సభ్యులు గిరిజనులకు తమవంతు సాయంగా నిత్యా వస రాలు అందజేయడం శు భపరిణామమన్నారు. కార్యక్రమంలో కృషి వికాస్ ఫౌండేషన్ అధ్యక్షులు టివి రమణ, ప్రజా గిరిజన యానాది సేవకులు గోవింద్, గుంపు శివశంకర్ కుటుంబ సభ్యులు, ధాత్రి స్టాఫ్ పాల్గొన్నారు.

# గ్రామీణ రైతుల సంక్షేమానికి నాబార్డ్ ప్రత్యేక కృషి

### - ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా వెల్లడి




నిమ్మనపల్లె, మేజర్‌న్యూస్ : గ్రామీణ ప్రాంత రైతుల సంక్షేమమే నాబార్డు ముఖ్య ఉద్దేశ్యమని ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా పేర్కొన్నారు. బుధవారం నిమ్మనపల్లెలో నాబార్డ్ సహకారంతో ఏర్పాటు చేసిన వారపు సంత ను టిడిపి నాయకులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత రైతులను వ్యవసాయం,వ్యాపారంలో ప్రోత్సహించడానికి 1982లో నాబార్డ్ బ్యాంకును ప్రారంభించారన్నారు. ఇది ఆసియాలోని రైతుల సంక్షేమం అభ్యున్నతికి కృషి చేస్తున్నన్నారు. రైతులకు విరి విగా సబ్సిడీ రుణాలు ఇవ్వడంతోపాటు వారు పండించిన ఉత్పత్తులను వ్యాపా రం చేసుకోవడానికి సహకారం అందిస్తుందన్నారు. ఇక నిమ్మనపల్లి మండల రైతులకు ఈ వారపు సంత ఎంతో ఉపయోగపడుతుందన్నారు. తాము పండిం చిన కూరగాయలను నేరుగా వారపుసంతలో విక్రయించుకోవచ్చునన్నారు. రైతుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక కృషి చేస్తున్నారని, నియోజకవర్గం రైతులకు తాను అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో నిమ్మలపల్లి మండల టిడిపి అధ్యక్షుడు రమణ, సీనియర్ నాయ కులు రాజన్న, రెడ్డెప్పరెడ్డి, శ్రీరామ రామాంజనేయులు, నాగార్జునబాబు, జీసిబీ వేణు, మహమ్మద్‌ఖాన్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గట్టుమీద పల్లెలో నేత్ర వైద్య శిబిరం విజయవంతం







చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం గట్టుమీద పల్లి గ్రామానికి చెందిన మన్నూరు సుబ్బరాయుడు సుబ్బమ్మ కుమారుడైన మన్నూరు చెంగయ్య యువకుడు సమాజం కోసం ఏదో చేయాలని తపన ఎప్పుడూ ఉండేది నేడు యువత పెడత్రోవ పడుతూ పార్టీలకు జల్సాలకు అలవాటు పడుతున్న ఈ రోజులలో ఆ యువకుడు ఆలోచన పదిమందికి ఏదో రకంగా సేవ చేయాలని సంకల్పించి మద్రాస్ లోని నేత్రాలయ కంటి ఆసుపత్రి వారిని సంప్రదించి మండలంలో ముఖ్యంగా తన సొంత గ్రామంలో మొట్టమొదటిసారిగా శిబిరాన్ని ఏర్పాటు చేయించాడు దాదాపు మండలంలోని చాలా గ్రామాల నుంచి శిబిరానికి వచ్చి కంటి పరీక్షలు చేయించు ఉన్నారు శిబిరంలో ఆపరేషన్కు అవసరమైన వారు గుర్తించి వారందరికీ రిజిస్ట్రేషన్ చేసుకుని దాదాపు 20 మందికి పైగా ఆపరేషన్లు అవసరమవుతాయని వారు సర్టిఫై చేస్తూ తొందరలోనే వీరందరికీ కోడూరు నుంచి చెన్నైకి అన్ని రకాల సదుపాయాలతో వాహనాలను సమకూర్చి చెన్నైకి తీసుకువెళ్లి అక్కడ ఆపరేషన్లు పూర్తి చేయించి తిరిగి కోడూరికి తీసుకువచ్చేంత వరకుకు బాధ్యత తీసుకుంటామని నిర్వాహకులు తెలియజేశారు చంగయ్య మాట్లాడుతూ చిన్నతనం నుండి అమ్మానాన్న సంపాదించిన దాంట్లో కనీసం 10% అయినా పేదవారి కోసం ఖర్చు పెట్టాలని అంటూ ఉండేవారు అది తమకు తల్లిదండ్రులు నేర్పించిన సంస్కారం అని తను లక్షల్లో సంపాదించకపోయిన తను సంపాదించిన దాంట్లో ఏదో ఒకరకంగా పేదలకు సేవ చేయాలనే సంకల్పం ఉందని కచ్చితంగా రాబోవు నెలలో మరో రకంగా పేదవారికి సహాయం చేయాలని నిర్ణయించుకున్నాను అన్నారు యువకులు ఇలా సమాజాన్ని ప్రభావితం చేయడం హర్షించదగ్గ పరిణామం మండలంలోని ఉన్నత స్థాయిలో ఉద్యోగాలు చేసుకుంటున్న ఎంతోమంది యువకులు కూడా సమాజానికి ఏదోరకంగా ఉపయోగపడాలని ప్రయత్నం చేయాలని అప్పుడు కచ్చితంగా సమాజం కూడా బాగుపడుతుందని సమాజ సేవకులు తెలియజేస్తున్నారు


పులివెందుల బ్రాహ్మణపల్లి మాలేగంగమ్మ ఆలయంలో మాలే గంగమ్మ తల్లి మహాలక్ష్మి దేవిగా దర్శనం


చెన్నూరులో శ్రీ సరస్వతి దేవి అలంకరణలో చౌడేశ్వరి అమ్మవారు.


వల్లూరులో కన్యకా పరమేశ్వరి ఆలయంలో సరస్వతి దేవి అలంకారంలో అమ్మవారు.


పులివెందులలో దసరా ఉత్సవాలలో భాగంగా శ్రీ అంకాలమ్మ తల్లి దేవస్థానంలో ప్రత్యేక పూజలు


పోరుమామిళ్లలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం లో సరస్వతి దేవి అలంకారం


బ్రహ్మంగారిమఠం శ్రీ ఈశ్వర దేవి మఠంలో సరస్వతి దేవి అలంకరణలో శ్రీ జగన్మాత ఈశ్వరి దేవి


ముద్దనూరులో సరస్వతి దేవి అలంకారంలో అమ్మవారు


జమ్మలమడుగు కన్నతిరిత్తంలో సరస్వతి దేవి అలంకారంలో శ్రీ బాల త్రిపుర సుందరి దేవి అమ్మవారు


కమలాపురంలో సరస్వతి దేవి అలంకారంలో అమ్మవారు

# ఆరోగ్యం కుదుటపరుస్తామని అంతమొందించారు

## జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు మీడియాకు వెల్లడి

మదనపల్లె,మేజర్ న్యూస్ : ఒంటరిగా ఉన్న స్వర్ణకుమారికి చేదోడు వాదోడుగా ఉన్న వెంకటేష్ ఆరోగ్యం కుదుటపరచడానికి తీసుకువెళ్ళి దారుణంగా హతమార్చడం జరిగిందని అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు పేర్కొన్నారు. స్వర్ణ కుమారి వద్ద ఉన్న నగదు,నగల కోసం ఆశపడి ఆమెకున్న అనారోగ్యాన్ని ఆసరాగా చేసుకొని ఆరోగ్యం కుదుటపరుస్తానని చెప్పి మరో వ్యక్తితో కలిసి హతమార్చాడని బుధవారం మదనపల్లె డిఎస్పీ కార్యాలయం లో జరిగిన విలేఖరుల సమావేశంలో వివరాలు వెల్లడిం చారు. 12 రోజుల తర్వాత అదృశ్యం కేసు మిస్టరీని మదనపల్లె పోలీసులు చేదించి నిందితులను అదుపులోకి తీసుకున్నారని, మృతురాలని పూడ్చిపెట్టిన ప్రదేశంలోనే పోస్టుమార్టం నిర్వహించి హత్య కేసు నమోదు చేశారన్నారు. స్వర్ణకుమారి (62) జగన్ కాలనీలో ఇంటిని నిర్మించుకుని అక్కడ నివాసం ఉంటోంది. అదే ప్రాంతంలో మేడికుర్తికి చెందిన సురేంద్ర, యల్లమ్మ దంపతులు నివాసముం టున్నారు. వీరికి కుమారుడు వెంకటేష స్వర్ణకుమారికి చేదోడు వాదోడుగా ఉంటూ అప్పుడప్పుడు పనుల్లో సహాయ పడేవాడు. ఈ క్రమంలో స్వర్ణకుమారి వద్ద ఉన్న నగదు, నగలపై ఆశపడ్డాడు. స్వర్ణకుమారి అప్పుడప్పుడు తనకు ఆరోగ్యం బాగోలేదని వెంకటేష్‌తో చెబుతుండేది. దీన్ని ఆసరాగా చేసుకున్న వెంకటేష్ స్థానిక గజ్జలకుంటలో ఉన్న అనిల్ తోకలిసి నగదు, నగలు దోచుకునేందుకు పథకం పన్నాడు. నాటువైద్యం చేసి మంత్రించేవారు తెలుసని, అక్కడికి వెళ్తే ఆరోగ్యం నయమవుతుందని స్వర్ణ కుమారిని వెంకటేష్ నమ్మించాడు. ఈ క్రమంలో గత నెల 28వ తేదీన తన ద్విచక్ర వాహనంలో ఎక్కించుకొని గజ్జలకుంటలో ఉన్న అనిల్ ఇంటికి వెళ్లాడు. అనిల్ ఇంట్లో స్వర్ణకుమారి పూజలో నిమగ్నమైన సమయంలో సుత్తితో ఆమె తలపై మోది హత్య చేశారు. ఆమె ఒంటిపై ఉన్న నగలను దోచుకుని స్థానికంగా ఉన్న ఓ ప్రైవేటు పైనాన్స్ బ్యాంకులో తాకట్టు పెట్టి సొమ్ము చేసుకున్నారు. అనంతరం ఆమె మృతదేహాన్ని ఓ గోనె సంచిలో వేసి, ఆరోజు రాత్రి నీరుగట్టువారిపల్లి సమీపంలోని స్మశాన వాటికలో అప్పటికే ఓ శవాన్ని పూడ్చి ఉన్న చోట గుంతను తవ్వి అందులో గోనె సంచితో పాటే మృతదేహాన్ని వేసి కప్పెట్టేసి అక్కడి నుంచి పరారయ్యారు. తల్లి అదృశ్యం కావడంతో కుమారుడు నాగేంద్ర అక్టోబర్ 1వ తేదీన మదనపల్లె తాలూకా పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అదృశ్యం కేసు నమోదు చేసిన డివిజన్ పరిధిని పోలీసులు బృందాలుగా ఏర్పడి, వివిధ కోణాల్లో దర్యాప్తును ప్రారం భించి నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారిచ్చిన సమాచారంతో మంగళవారం నీరుగట్టువారిపల్లి స్మశాన వాటికలో మృతదేహాన్ని వెలికి తీసి అక్కడే పోస్టుమార్టం నిర్వహించి



మృతదేహాన్ని కుమారుడు నాగేంద్ర ప్రసాద్‌కు అప్పగించారని తెలిపారు. మిగిలిన ముగ్గురు నిందితుల కోసం గాలిస్తున్నామని, త్వరలోనే అరెస్ట్ చేస్తామన్నారు. కార్యక్రమంలో సీఐలు, ఎస్.ఐలు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ రెడ్డి కార్పొరేషన్ చైర్మన్‌ను వెంటనే నియమించాలి

## రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ డిమాండ్



పులివెందుల అర్బన్, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రెడ్డి సామాజికవర్గం సంక్షేమం కోసం రెడ్డి కార్పొరేషను చైర్మన్ను నియమించి నిధులు కేటాయించాలని రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్ర రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పత్రికా ముఖంగా సమాచారాన్ని తెలియజేస్తూ రాష్ట్రంలో 70 లక్షలకు పైగా ఉన్న రెడ్డి సామాజికవర్గంలో 80 శాతం మంది పేద, మధ్య తరగతి వారేనని చెప్పారు. రెడ్డి కార్పొరేషన్ ముందు పెడుతున్న డిమాండ్లు రెడ్డి రైతులకు సబ్సిడీలో ట్రాక్టర్లు మరియు వ్యవసాయ యంత్రాలు వ్యవసాయ పరికరాలు మొదలగునవి ఇవ్వాలి, స్వయం ఉపాధి సహకారంగాలలో చేయూత ఇవ్వాలి, రెడ్లకు రక్షణ నిధి ఏర్పాటు చేయాలి, ప్రమాదవశాత్తు రెడ్డి రైతు మరణిస్తే 10 లక్షలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలి, విదేశీ విద్య వెళ్లే పేద,మధ్యతరగతి రెడ్డి పిల్లలకు 20 లక్షలు రూపాయలు విదేశీ విద్య నిధి ఇవ్వాలి. అలాగే ఎస్సీ ఎస్టీ బీసీ ఎలా అయితే హాస్టల్లో వస్తే గృహాలు ఉన్నాయో రెడ్డి కార్పొరేషన్ ద్వారా రెడ్లకు కూడా రెడ్డి వసతి గృహాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ సి డి ఎస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు శ్రీలత కాలవ నేషనల్ కన్వీనర్ వల్లపురెడ్డి వెంగళ రెడ్డి, రాష్ట్ర కోశాధికారి శివ నాగిరెడ్డి, రాయలసీమ యూత్ కన్వీనర్ చప్పిడి జగదీశ్వర్ రెడ్డి పాల్గొనడం జరిగింది.

# కర్పూరవల్లి కమనీయం



తొండూరు మేజర్‌న్యూస్ : ఈ ఆకు,గొంతు నొప్పి,జలుబులను తగ్గిస్తుంది. ఆకును నమలి,రసం మింగడం వల్ల గొంతు నొప్పి తగ్గుతుంది. ఆకు రసాన్ని తేనెతో కలిపి తీసుకోవడం వల్ల జలుబు తగ్గుతుంది. వానాకాలం, చలికాలాల్లో ఈ ఆకుతో బజ్జీలు వండుకుని తినడం ద్వారా దీన్లోని ఔషధగుణాలను ఉపయోగించుకోవచ్చు.ఈ ఆకులను నూరి గాయాలకు, దెబ్బలకూ, కాలిన బొబ్బలకూ పట్టు వేయవచ్చు. అజీర్తి,నోటి పుండ్లు, చర్మ ఇన్‌ఫెక్షన్లు,వెక్కిళ్లు,పొట్టలో నొప్పుల నుంచి ఈ ఆకు ఉపశమనాన్ని అందిస్తుంది. ఇమ్యూనిటీని పెంచుకోవడం కోసం ఈ ఆకులతో తయారుచేసుకున్న కషాయం తాగాలి. కర్పూరవల్లి ఆకులను మరగకాచి, ఆవిరి పడితే ఛాతీలో పేరుకున్న కఫం కరుగుతుంది. రసాన్ని ఛాతీకి పూసుకున్నా ఫలితం ఉంటుంది. కర్పూరవల్లితో తయారుచేసిన ఎసెన్షియల్ ఆయిల్,యాంటీ కేన్సర్ గుణాలను కనబరిచినట్టు పరిశోధనల్లో రుజువైంది.

# చిత్తావారి వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే



పోరుమామిళ్ల, మేయర్‌న్యూస్ : పోరుమామిళ్ల పట్టణంలో చిత్తాస్ గ్రాండ్ ఫోర్ట్ కళ్యాణ మండపంలో రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి కుమారుని వివాహ వేడుకలకు విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంపీ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్సీ డీసీ గోవింద రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ, మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ భాష, కడప మేయర్ సురేష్ బాబు, ఫుడ్ కమిషన్ చైర్మన్ చిత్త విజయ్ ప్రతాప్ రెడ్డి, బద్వేల్ నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త రమణారెడ్డి , బద్వేలు నియోజకవర్గ యూత్ అధ్యక్షులు ఆదిత్య రెడ్డి, సంబటూరి ప్రసాద్ రెడ్డి, పులి సునీల్ కుమార్, డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, ఎంపీపీలు జడ్పిటిసిలు సర్పంచులు మున్సిపల్ చైర్మన్, మార్కెట్ యార్డ్ చైర్మన్,పలు ప్రజా ప్రతినిధులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

# ప్రపంచ విప్లవకారుడు చేగువేరా 57వ వర్ధంతి వేడుకలు




కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్: ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం, ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ ఆధ్వర్యంలో చేగువేరా 57వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు బుధవారం కడప జిల్లా కేంద్రంలో పిడియస్ యు రాయలసీమ ప్రాంతీయ కార్యాలయంలో కామ్రేడ్ చేగువేరా చిత్రపటానికి పూలమా లలు వేసి ఘనంగా విప్లవ జోహార్లు అర్పించారు ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం అంకన్న మాట్లాడుతూ చేగువేరా విద్యార్థి దశ నుంచి విప్లవభావా లకు ఆకర్షితుడై ప్రపంచ విప్లవకా రులలో ప్రముఖుడుగా నిలిచాడని తెలిపారు.లాటిన్ అమెరికా దేశాలలోని బొగ్గగని కార్మికులు పేద ప్రజల అభ్యున్నతికి ఉద్యమిం చాడని చెప్పారు అమెరికావంటి సామ్రాజ్య వాద దేశాలకు వ్యతిరేకంగా వీరోచిత పోరాటాలు చేసి ప్రాణాలర్పించిన వీరయోధుడు చేగువేరా అని ఆయన ధైర్య సాహసాలను ప్రసంశిం చాడు.చేగు వేరా ప్రపంచంలోని నేటి యువతకు ఆదర్శంగా స్ఫూర్తిగా నిలిచాడని, ఆయన ఆశయ సాధనకు మనమంతా కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిడియస్‌యు జిల్లా కార్యదర్శి జి.శ్రీనాథ్ యాదవ్, పివైఎల్ జిల్లా నాయకుడు ముబారక్ భాషా,పిడియస్ యు నగర నాయకులు షమీముల్లా తదితరులు పాల్గొన్నారు.

# జమ్మలమడుగు ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి: సిఐటీయు




జమ్మలమడుగు రూరల్, మేజర్‌న్యూస్:జమ్మలమడుగు ఆసుపత్రిలో పనిచేస్తున్న సానిటేషన్ వర్కర్లకు ప్రతి నెల కాంట్రాక్టర్ జీతాలు ఇవ్వకపోవడంతో చాలా ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి నెల ఐదో తారీకు లోపల శానిటేషన్ వర్కర్లకు జీతాలు ఇస్తామని చెప్పి కాంట్రాక్టర్ ప్రభుత్వంతో అగ్రిమెంట్ చేసుకున్నారని తెలిపారు.కానీ శానిటేషన్ వర్కర్లకు మాత్రం ప్రతినెల ఐదో తారీకు లోపల జీతాలు ఇవ్వడం లేదని తెలిపారు. నెలలా కొద్ది జీతాలు పెండింగ్ పెడుతూ మూడు నెల్లా జీతాలు ఇచ్చి మిగతా జీతాలు బ్యాలెన్స్ పెడుతున్నారు. ఇలా అయితే వర్కర్లు కుటుంబాలు ఎలా పోషించుకుంటారని అన్నారు. శానిటేషన్ కార్మికులకు జీవో నెంబర్ 549 ప్రకారం 16,000 వేతనం ఇవ్వాలని అన్నారు.వారానికి వీక్లీ ఆఫ్ లేదు. నెలకు 4 వీక్లీ ఆఫ్లు లేవు. సంవత్సరానికి 15 క్యాజువల్ లీవులు ఇవ్వడం లేదు. శానిటేషన్ వర్కర్లతో ఇతర పనులు చేపించకూడదు అన్నారు. బెడ్స్కు అనుగుణంగా వర్కర్లను కేటాయించాలన్నారు. వర్కర్లపై పని ఒత్తిడి లేకుండా చూడాలని అన్నారు. ఈఎస్ఐ. పిఎఫ్‌కు సంబంధించిన వివరాలు హాస్పిటల్ ఆవరణలో వర్కర్లు చూసుకుండేలా నోటీస్ బోర్డు ఏర్పాటు చేయాలని తెలిపారు. మూడేళ్ల అవుతున్న డ్యూటీ డ్రస్సులు ఇప్పటివరకు ఇవ్వలేదని తెలిపారు. వర్కర్లపైన దౌర్జన్యం ప్రదర్శిస్తున్న సూపర్వైజర్ పీరాపై కఠిన చర్యలు తీసుకొని వెంటనే విధుల నుండి తొలగించాలని తెలిపారు. ఈ సమస్యల అన్నిటిని పైన హాస్పిటల్ సూపరింటెంట్ స్పందించి ఉన్నత అధికారుల దృష్టికి తీసుకుపోయి సమస్యలన్నిటిని వెంటనే పరిష్కరించాలని తెలిపారు. సకాలంలో స్పందించకపోతే కాంట్రాక్టర్ అగ్రిమెంట్ రద్దు చేయాలని కోరారు. వర్కర్ల సమస్యలన్నీ.14 రోజుల కాలపరిమితిలో సమస్యలు పరిష్కారం కాకపోతే వర్కర్లను కార్మికులను కలుపుకొని ఆసుపత్రి ముందర ధర్నా చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ వర్కర్లు మున్సిపల్ యూనియన్ నాయకులు శేఖర్, స్వామి, భీమా పాల్గొన్నారు.

# కడప ఉక్కు పరిశ్రమను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్మించాలి

## రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పివి సుందరరామరాజు




కడప సిటి మేజర్ న్యూస్: విభజన చట్ట ప్రకారం కడప జిల్లాలో ఏర్పాటు చేయవలసిన ఉక్కు పరిశ్రమను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సేయిల్ ఆధ్వర్యంలో నిర్మించి నిరుద్యోగ తీవ్రతను తగ్గించాలని అఖిలభారత ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పివి సుందర రామరాజు డిమాండ్ చేశారు. బుధవారం కడప నగరంలో జరిగిన రాయలసీమ జిల్లాల వర్క్ షాప్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ విభజన చట్టప్రకారం కడప జిల్లాలో ఏర్పాటు చేయాల్సిన ఉక్కు పరిశ్రమ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్షల వల్ల వెనుకకు పోతుందని, ఎన్నికల సమయంలో మాత్రమే ఉక్కు పరిశ్రమలు నిర్మిస్తామని హామీలు ఇచ్చి, తీరా అధికారంలోకి వచ్చాక విస్మరిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తే పరోక్షంగా ప్రత్యక్షంగా వేలాది మందికి ఉపయోగ అవకాశాలు దొరుకుతాయని నిరుద్యోగుల సంఖ్య తగ్గించవచ్చని, రాష్ట్ర ప్రభుత్వం అలాంటి కృషి చేయకుండా కడప జిల్లా పై నిర్లక్ష్యం చూపించడం తగదన్నారు. రాష్ట్రంలో రాయలసీమ వాసులే ముఖ్య మంత్రులు అయినప్పటికీ రాయలసీమలో పరిశ్రమలు స్థాపించడంలో ఘోరంగా వైఫల్యం చెందారని వారు వాపోయారు. ఈ సమావేశంలో ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బీరం సుభాష్ చంద్ర రెడ్డి, పార్టీ రాయలసీమ కన్వీనర్ జయవర్ధన్, అఖిలభారత అగ్రగామి మహిళా సమితి రాష్ట్ర కో కన్వీనర్ సుబ్బమ్మ, పార్టీ సీనియర్ నాయకులు ప్రదీప్ రెడ్డి, అనంతపురం జిల్లా పార్టీ నాయకులు పృథ్వి, సత్యసాయి జిల్లా పార్టీ నాయకులు పోతులయ్య, అఖిలభారత విద్యార్థి బ్లాక్ కడప జిల్లా కన్వీనర్ రాజేంద్ర, నాయకులు అజ్మతుల్లా, చరణ్, తదితరులు పాల్గొన్నారు.

# సిఎం చంద్రబాబుకు బహిరంగ లేఖ

## - మ్యాచింగ్ గ్రాంట్ నిధులు చెల్లించి, రైల్వే పనులు పునః ప్రారంభించండి - డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



వేంపల్లె,మేజర్‌న్యూస్: కడప-రాయచోటి- మదనపల్లి- బెంగళూరు నూతన రైల్వే మార్గాన్ని సుగమం చేయాలని బుధవారం కాంగ్రెస్ పార్టీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబుకు బహిరంగ సభ రాశారు. రాయలసీమ ప్రాంత అన్ని వర్గాల ప్రజల సమగ్రాభివృద్ధి కోసం 2008-09 రైల్వే బడ్జెట్ లో నూతన బ్రాడ్ గేజ్ రైలు మార్గం మంజురైందని, 50 శాతం కేంద్రం, 50 శాతం రాష్ట్ర ప్రభుత్వం భరించే షరతులతో 2010 ఏడాది సెప్టెంబర్ మాసంలో అప్పటి రైల్వే మంత్రి మునియప్ప శంకుస్థాపన చేశారని లేఖలో పేర్కొన్నారు. మొదటి దశలో కడప నుండి పెండ్లిమర్రి, రెండో దశ పెండ్లిమర్రి నుండి లక్కిరెడ్డిపల్లి, రాయచోటి, వాల్మీకిపురం, వాయల్పాడు మీదుగా మదనపల్లి, మూడో దశ మదనపల్లి నుండి రాష్ట్ర సరిహద్దు ముల్బాగల్, నాలుగో దశ అక్కడ నుండి కోలార్ వరకు నిర్మా ణం పూర్తి అయ్యేలా రూపకల్పన జరిగిందన్నారు. కడప నుండి పెండ్లి మర్రి వరకు రూ. 351 కోట్లు ఖర్చుచేసి పనులు పూర్తి అయ్యాయి. రాష్ట్ర వాటాగా కాంగ్రెస్, టిడిపి ప్రభుత్వాలు రూ. 132.39 కోట్లు చెల్లించి నట్లు తెలిపారు. అనంతరం వైకాపా ప్రభుత్వం వచ్చాక రాష్ట్ర వాటా చెల్లించని కారణంగా రైల్వేశాఖ పనులు నిలిపేసిందన్నారు. అంతేకా కుండా అందుకు సంబంధించిన పనులు నిలిపేసి, ముద్దనూరు-పులివెం దుల-ముదిగుబ్బ నూతన రైల్వే లైన్ మంజూరు చేయాలని 2021, జూన్ 17న వైకాపా ప్రభుత్వం లేఖ రాసినట్లు వెల్లడించారు. ఇది చారిత్రక తప్పిదమని తులసిరెడ్డి మండిపడ్డారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వ వాటాగా చెల్లించాల్సిన మ్యాచింగ్ గ్రాంట్ నిధులు వెంటనే చెల్లించి, రైల్వేశాఖ పనులు పునః ప్రారంభించే విధంగా కృషిచేయాలని చంద్రబాబును లేఖ ద్వారా తులసిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

# 4వ సారి తిరుమలకు పాదయాత్రగా టిడిపి శ్రేణులు

## తిరుమల పాదయాత్రను ప్రారంభించిన - రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి

వల్లూరు, మేజర్‌న్యూస్ : మండల పరిధిలో పైడికాలువ గ్రామంలోని టిడిపి నాయకులు ఆకుల శ్రీనివాసులు, ఆకుల వెంకట సుబ్బయ్యలు బుధవారం మొక్కుబడిలో భాగంగా పైడికాలువ గ్రామం నుంచి తిరుమలకు చేపట్టిన పాదయాత్రను ప్రారంభించిన రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి, ఆకుల శ్రీనివాసులు, ఆకుల వెంకటసుబ్బయ్య లు ఇచ్చిన వివరాల మేరకు పుత్తా నరసింహారెడ్డి ఎమ్మెల్యే గా గెలవాలని తిరుమలకు 3సార్లు పాదయాత్ర చేయడం జరిగింది, అలాగే 2024 ఎన్నికలలో పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి ఎమ్మెల్యేగా గెలవాలని తిరుమల వెంకన్న స్వామిని మొక్కుకోవడం జరిగిందన్నారు, కమలాపురం ఎమ్మెల్యేగా పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి శాసన సభ్యులుగా గెలుపొందడంతో మొక్కుబడి చెల్లించేందుకు గ్రామంలోని 50 కుటుంబాలతో పైడికాలువ గ్రామం నుంచి తిరుమలకు పాదయాత్రగా వెళ్తున్నామన్నారు, ముందుగా పైడికాలువ గ్రామంలోని శ్రీ రాజ్యలక్ష్మి సమేత చెన్నకేశవ స్వామి ఆలయంలో పూజలు నిర్వహించి తిరుమల పాదయాత్రను ప్రారంభించిన పుత్తా నరసింహారెడ్డి, పాదయాత్ర చేస్తున్న వారిని ఆశీర్వదించిన వేదపండితుడు హరి నారాయణ స్వామి, పుత్తా నరసింహారెడ్డి మాట్లాడుతూ తిరుమల వెంకన్న స్వామి ఆశీస్సులతో ఈ పాదయాత్ర జయప్రదం కావాలని కోరుకుంటున్నాను అన్నారు, మా గెలుపు కోసం మొక్కుబడి పెట్టుకుని తిరుమలకు కాలినడకన వెళ్లడం అభినందనీయమన్నారు, అభివృద్ధి కోసం గెలిపించారు అందరికీ అండగా నిలుస్తామని తెలిపారు,



పాదయాత్ర చేస్తున్న వారిలో గంగభవాని, హరిత మరో 40 కుటుంబాలు ఉన్నాయి, ఈ కార్యక్రమంలో వల్లూరు మండల టిడిపి అధ్యక్షుడు లేబాక నాగేశ్వర్ రెడ్డి, మండల టిడిపి కార్య నిర్వాహ కార్యదర్శి ఎల్లప్ప గారి రామచంద్రారెడ్డి, మదన్ మోహన్ రెడ్డి, సుధా రమణారెడ్డి, గోటూరు టిడిపి నాయకులు వెంకటసుబ్బయ్య యాదవ్, ఫైర్ శివారెడ్డి, వీరారెడ్డి, శంకర్ రెడ్డి, దివాకర్ రెడ్డి, ఏటూరు రామచంద్రారెడ్డి, శివారెడ్డి, పైడికాలువ గ్రామ ప్రజలు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా బిందె సేవా కార్యక్రమం

కమలాపురం, మేజర్‌న్యూస్: కమలాపురం శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి శరన్నవరాత్రులు ఉత్సవాలలో భాగంగా 7వ రోజు బుధవారం మూలా నక్షత్రంలో బిందె సేవా కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధానఅర్చకులు ఆధ్వర్యంలో స్వామి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆర్యవైశ్యులందరూ పాల్గొని అమ్మవారి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఆర్య వైశ్యులు అమ్మవారిని దర్శించుకుని అమ్మవారికి పూజలు నిర్వహించారు. తీర్థ ప్రసాద వినియోగం జరిగినది. సాయంకాలం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు 7 గంటల నుండి సరస్వతి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. సరస్వతి దేవి అలంకారంలో ఉన్న శ్రీ వాసవి మాతా కన్యకా పరమేశ్వరి అమ్మవారిని ఆర్యవైశ్య సభ్యులతోపాటు, కమలాపురం మండల పరిధిలోని పలు గ్రామాల నుండి భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. సరస్వతి దేవి అలంకారంలో ఉన్న అమ్మవారిని దర్శించుకుంటే విద్యార్థులకు చదువులు చక్కగా వస్తాయని వారు తెలిపారు. విద్యాబుద్ధులు మారడానికి, ఉన్నతమైన పదవులను అలంకరించడానికి సరస్వతీ దేవి సహకారం అవసరమని, సరస్వతి దేవి రూపంలో ఉన్న అమ్మవారిని దర్శించుకోవడం వలన అవన్నీ ప్రాప్తిస్తాయని వారు తెలిపారు. ఆలయ కమిటీ ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాటు చేస్తూ ఉన్నారు.



### ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి దసరా కమిటీ ఆహ్వానం మేరకు అమ్మవారి శాలకు వెళ్లి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు ఎమ్మెల్యే రాక సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికారు అనంతరం శాలువాతో పూలమాలతో సన్మానం చేశారు అనంతరం ఎమ్మెల్యేకు తీర్థ ప్రసాదాలు అందజేశారు అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో పాడి పంటలతో సంతోషంగా ఉండాలని ప్రార్థించాను అని తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు .

# గ్రామాల్లో ఉమ్మడి వనరుల అభివృద్ధే లక్ష్యం

అట్లూరు, మేజర్ న్యూస్: అట్లూరు మండలంలోని ఉపాధి హామీ కార్యాలయంలో బుధవారం మండల స్థాయి ఉమ్మడి వనరుల అభివృద్ధి సమావేశం అట్లూరు ఎంపీడీవో భాస్కర్ బాబు అధ్యక్షతన నిర్వహించారు ఈ సమావేశానికి మండలంలోని 25 గ్రామాలకు సంబంధించిన ప్రతినిధులు హాజరయ్యారు ఈ సమావేశానికి జిల్లా క్లస్టర్ కోఆర్డినేటర్ రామకృష్ణ పాల్గొని మాట్లాడుతూ గ్రామం పచ్చగా ఉండాలంటే ఆ గ్రామంలో ఉండే ఉమ్మడి వనరులు కొండలు, గుట్టలు, వాగులు, వంకలు, చెరువులు స్మశానవాటిక లలో అభివృద్ధి పనులు జరగాలని కొండలు గుట్టలలో ఉపాధి పనులు ప్రారంభించి గ్రామస్తుల యొక్క జీవన విధానాన్ని మెరుగుపరచాలని కొండలు గుట్టలలో మొక్కలు నాటించడం వలన మేఘాలు వర్షించి కొండలపై పడి నీరు వాగులు వంకల ద్వారా, చెరువులకు వచ్చి చేరుతాయని ఆ నీటిని గ్రామంలోని ప్రజలందరూ కూడా తాగు నీటికి , వ్యవసాయ పనులకు , పశువులకు త్రాగనీరు వివిధ రకాల అవసరాలకు వినియోగించుకుంటారని ఆయన పేర్కొన్నారు అనంతరం ఎంపీడీవో భాస్కర్ బాబు మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న సమస్యలను గుర్తించి సంబంధిత అధికారులకు తెలియజేయాలని కోరారు సమస్యలను త్వరితగతిన పూర్తి చేసేలా అధికారులు చర్యలు



చేపడతారని ఆయన తెలిపారు అట్లూరు మండల ఏపీవో జయ చంద్ర మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామంలో కూడా ఉమ్మడి వనరులను కాపాడి గ్రామాన్ని అభివృద్ధి చేసుకునే విధంగా ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఆయన అన్నారు మండలం పరిధిలోని గ్రామాలలో ఉండే రైతులందరూ కూడా పండ్ల తోటలను పెంచుకునేందుకు వీలుందని రైతులు ముందుకు రావాలని ఈసి సుధాకర్ అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కార్యాలయ సిబ్బంది పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు

# పొలం పిలుస్తుంది కార్యక్రమం

## రైతులు మెరుగైన సాగు పద్ధతులపై అవగాహన కలిగి ఉండాలి మండల వ్యవసాయ అధికారి ఎం. సరస్వతి




కమలాపురం, మేజర్‌న్యూస్ : ప్రతి రైతు మెరుగైన సాగు పద్ధతులపై అవగాహన కలిగి ఉండాలని మండల వ్యవసాయ అధికారి సరస్వతి తెలిపారు బుధవారం మండలంలోని దాదిరెడ్డిపల్లి మరియు గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పొలం పిలుస్తోంది కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని రైతులకు తెలియజేశారు.పొలం పిలుస్తుంది కార్యక్రమం లక్ష్యం ఏమనగా రైతులు మెరుగైన సాగు పద్ధతులను అవలంబించి సాగు వ్యయాన్ని తగ్గించి రైతుల ఆదాయ స్థాయిలను పెంచడం. అంతేకాకుండా పొలం పిలుస్తుంది కార్యక్రమంలో వ్యవసాయ మరియు అనుబంధ రంగాల సమాచారాన్ని మరియు జ్ఞానాన్ని ,నూతన పద్ధతులను వ్యవసాయ విస్తరణ సిబ్బంది ద్వారా రైతులకు అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. వేరుశనగ పంట యొక్క యాజమాన్య పద్ధతులను తెలియజేశారు. వేరుశనగ పంటలో విత్తన శుద్ధి తప్పనిసరిగా పాటించాలని విత్తన శుద్ధికి టేబుకేనజోల్ మరియు ఇమిడాక్లోప్రిడ్ మందును 2 ఎంఎల్ కేజీ విత్తనానికి ఉపయోగించి మొవ్వ కుళ్ళు మరియు కాండం కుళ్ళు తెగుళ్ళను నివారించవచ్చు అని తెలియజేశారు. వేరుశనగ పంటలో ఎర పంటగా అలసంద పంటను వేయడం వలన మిత్ర పురుగులను పొలంలో పెంచవచ్చని తెలిపారు. అంతేకాకుండా రక్షక పంటగా జొన్న లేదా మొక్కజొన్న లేదా సజ్జ పంటలను తప్పనిసరిగా వేసుకోవాలని సూచించారు తద్వారా వైరస్ తెగుళ్లను నివారించవచ్చు అని తెలియజేశారు. పొలంలో ఎకరాకు 10 నుంచి 15 చొప్పున పసుపు రంగు ,నీలం రంగు, తెలుపు రంగు జిగురట్టలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు. వేరుశనగలు మేలైన యాజమాన్య పద్ధతులను చేపట్టి అధిక దిగుబడులను సాధించాలని మండల వ్యవసాయ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# డిసిసి బ్యాంకు నూతన బ్రాంచ్ ని ప్రారంభించిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్



బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్ : కడప జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ( డిసిసి బ్యాంకు) అభివృద్ధికి ప్రజలు సహకరించాలని మైదుకూరు నియోజకవర్గం శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు బుధవారము బ్రహ్మంగారిమఠం మండలంలో కడప జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (డిసిసి బ్యాంక్) నూతన కార్యాలయాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు అనంతరం నూతన బ్రాంచ్ నందు జ్యోతి ప్రజ్వలన నిర్వహించి పూజా కార్యక్రమాలను ఎమ్మెల్యే చేపట్టారు అనంతరం నూతన లాకర్ పరిశీలించారు. అనంతరం ఏర్పాటుచేసిన ఖాతాదారుల సమావేశంలో ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ డిసిసిబి బ్యాంకు అభివృద్ధికి మండలంలోని ప్రజలందరూ సహకరించాలని ఎమ్మెల్యే కోరారు. అనంతరం ముఖ్య కార్యనిర్వహణ అధికారి పి రాజామణి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా నూతన బ్రాంచ్ ని ప్రారంభించడం జరిగిందని ప్రజలందరూ నూతన బ్రాంచ్‌ని సందర్శించి తమ యొక్క ఖాతాలను బ్యాంకు నందు చేసుకోవాలని ఆమె తెలిపారు అనంతరం అన్ని బ్యాంకుల కంటే డిసిసిబి బ్యాంకు లో అత్యధిక వడ్డీని ఇస్తున్నామన్నారు ప్రజలందరూ డిసిసిబి బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని డిసిసి బ్యాంకు సీఈవో పి రాజామణి ప్రజలకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, తెలుగుదేశం పార్టీ మండల నాయకులు ముడుమాల పోలిరెడ్డి , ఎస్సార్ శ్రీనివాసులు రెడ్డి సాంబ శివారెడ్డి, మిల్లు శ్రీను,పూజ శివ యాదవ్ మేకల సుధాకర్ యాదవ్, బోలా శ్రీను, మల్లెపల్లె పోతులూరు ,బ్రహ్మంగారిమఠం బ్రాంచ్ మేనేజర్ వి.నవీన్, అసిస్టెంట్ మేనేజర్ దస్తగిరి, హెడ్ ఆఫీస్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్లు నారాయణరాజు, రాజేంద్రప్రసాద్ రెడ్డి, వీరబ్రహ్మం, హెడ్ ఆఫీస్ మేనేజర్లు నరసయ్య నారాయణరెడ్డి సూర్యనారాయణ సిబ్బంది సుధాకర్ తేజ్ దీపు కార్యకర్తలు పాల్గొన్నారు.